


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 7, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ) సభ్యులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆ పార్టీ ప్రచారం చేస్తున్నట్లుగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌పై హక్కులను కృష్ణా బోర్డుకు దఖలు చేయలేదని తెలిపారు.

'కాళేశ్వరం' భయంతో

# కృష్ణాపై దుష్ప్రచారం

## కాళేశ్వరం అవినీతిపై శ్వేతపత్రం నేపథ్యంలోనే బీఆర్ఎస్ కుట్ర

- ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలి
- సాగర్, శ్రీశైలంలను కేఆర్ఎంబీకి అప్పగించలేదు
- ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలి
- లోక్‌సభ ఎన్నికలను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దు
- అజాగ్రత్తగా ఉంటే మూల్యం చెల్లించుకుంటాం
- అభ్యర్థులకు గెలుపు, సామాజిక న్యాయం ప్రాతిపదిక
- ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ) సభ్యులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆ పార్టీ ప్రచారం చేస్తున్నట్లుగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌పై హక్కులను కృష్ణా బోర్డుకు దఖలు చేయలేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై విజిలెన్స్ విచారణ, శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఈ దుష్ప్రచారాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఈ కుట్ర అర్థమయ్యేలా పత్రికా సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించి వివరించాలని అన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాల నేతలకు ఈ విషయమై ప్రత్యేక సూచనలు చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలకు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ 309 దరఖాస్తులు అందిన నేపథ్యంలో.. వాటిని పరిశీలించి షార్ట్ లిస్ట్ చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ మంగళవారం గాంధీభవన్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ

(మిగతా 2వ పేజీలో)

# ఎవరూ టచ్ చేయలేరు

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



- కృష్ణా ప్రాజెక్టుల పరిరక్షణకు మరో ప్రజా ఉద్యమం
- కాంగ్రెస్ వైఖరిని, వైఫల్యాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతం
- కేఆర్ఎంబీకి అప్పగిస్తే రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నష్టం
- డ్యామ్‌కు సున్నం వేయాలన్నా పర్మిషన్ తీసుకోవాలె
- కేంద్రం ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా ప్రాజెక్టులను అప్పగించలే
- రాష్ట్రపతి పాలన పెడుతమన్నా.. ఎన్నడూ లొంగలేదు
- కాంగ్రెస్ సర్కారుకు తెలివిలేదు.. అవగాహన లేదు
- మన హక్కులు, ప్రాజెక్టులను పరాయిపాలు చేస్తున్నది
- తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కి పోడు
- రాష్ట్రానికి అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ స్పష్టీకరణ

శాసనసభలో ఇప్పుడు బీఆర్ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలున్నారు. 39 మంది అంటే ఆషామాషీ నంబర్ కాదు. ప్రభుత్వం మెడలు వంచే వరకు మన ఎమ్మెల్యేలు సభలో కొట్లాడుతరు. సభ బయట ప్రజల్లో ఉండి నాయకులు కొట్లాడుతరు. ఆరునూరైనా నల్లగొండలో సభ పెట్టి తీరుతం. బీఆర్ఎస్ కార్యకర్తలకు కొట్లాడటం కొత్తకాదు. ఉద్యమకాలంలో అనేక పోరాటాలు చేసినం. జిట్టా బాలకృష్ణారెడ్డీ.. మనం మళ్లా పాత రోజులు గుర్తు చేసుకుందాం.. కొట్లాటకు సిద్ధమవుదామా? నల్లగొండలో తల్వార్లు తిప్పుదామా రవీందర్‌సింగ్?

\- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## చెరువుల ఆక్రమణలను తీవ్రంగా పరిగణించాలి

- లేదంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు
- చెరువుల ఆక్రమణలపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- అడ్వొకేట్ కమిషనర్లుగా ఇద్దరు న్యాయవాదుల నియామకం
- 3 వారాల్లో 16 చెరువులపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ మార్చి 11కు వాయిదా



2లో

## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

ఎమ్మెల్యేలతో కలిసి సుప్రీంకోర్టులో వాదనలకు హాజరైన మంత్రి



2లో

## కేసీఆర్‌కు నీళ్ల గురించి అవగాహన లేదు: భట్టి

నీళ్లు, ప్రాజెక్టుల గురించి తెలియదు కాబట్టే కూలిపోయే కాళేశ్వరంను నిర్మించారని విమర్శ



2లో

## చనిపోయిన తండ్రిపై ఎఫ్ఐఆర్ వేసుకోమని చెప్పిన వ్యక్తి ఈ జగన్: చంద్రబాబు



చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏర్పాటు చేసిన రా.. కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆవేశపూరిత ప్రసంగం చేశారు. సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ రోజు పులివెందుల పంచాయితీ ఒకటి తయారైందని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అడ్డంగా దోచేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అంటూ ఆరోపించారు. “వైఎస్సార్ చనిపోయాక మొత్తం అవినీతి బయటికి వచ్చింది. రూ.42 వేల కోట్ల మేర అవినీతి జరిగిందని సీబీఐ చెప్పింది. ఆ సమయంలో కేసుల నుంచి తప్పించుకోవడానికి జగన్ ప్రయత్నించాడు. చనిపోయిన తన తండ్రిపై ఎఫ్ఐఆర్ వేసుకోమని చెప్పాడు... తనకేమీ సంబంధం లేదని అన్నాడు. జగన్ జైల్లో ఉన్నప్పుడు నేను పాదయాత్ర చేస్తుంటే, నాకు కౌంటర్ గా తన చెల్లితో పాదయాత్ర చేయించాడు. 2019 ఎన్నికల ముందు బాబాయ్ ని గొడ్డలితో చంపింది ఎవరు? సానుభూతి పొందింది ఎవరు? కోడికత్తి శ్రీను ఘటన ఏమైంది? కోడికత్తి ఘటనలో శ్రీను మాత్రం ఐదేళ్లుగా జైల్లో ఉంటే, బాబాయ్ ని చంపిన వ్యక్తి మాత్రం రోడ్డుపై తిరుగుతున్నాడు. ఆ రోజు కుటుంబాన్నే మోసం చేశాడు... ఇవాళ వివేకా కూతురుపైనే కేసులు పెట్టే పరిస్థితికి వచ్చాడు. ఇప్పుడు చెల్లెలు

(మిగతా 2వ పేజీలో)



## ఒక్క అబద్ధం ఆడని కారణంగా ఐదేళ్లు ప్రతిపక్షంలో కూర్చున్నా: అసెంబ్లీలో సీఎం జగన్

ఎన్నికల్లో రైతు రుణమాఫీ హామీ ఇవ్వమంటూ సలహాలు వచ్చినా సాధ్యంకాని వాగ్దానం చేయలేకపోయాను: ఏపీ సీఎం




## ఆంక్షలపై పునరాలోచించాలి

### ప్రధాని మోదీ, ఆర్బీఐకి స్టార్టప్‌ల లేఖ.. పేటీఎం సంక్షోభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: పేటీఎంకు మద్దతుగా పదికిపైగా స్టార్టప్‌లు కదిలాయి. పేటీఎం అనుబంధ సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఇటీవలి ఆంక్షలు సరికాదని, పునరాలోచించాలని కోరుతూ అటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, ఇటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు దాదాపు డజను స్టార్టప్‌ల వ్యవస్థాపకులు లేఖ రాశారు. 'పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ తీసుకున్న చర్యలు, పెట్టిన ఆంక్షలు యావత్తు ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌ను కలవరపర్చేలా ఉన్నాయి. దీనిపై ఫిన్‌టెక్ కంపెనీలతో నిర్మాణాత్మక చర్చలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని సదరు లేఖలో స్టార్టప్ ఫౌండర్లు పేర్కొన్నారు. దీనిపై అంతా సంతకాలు కూడా చేశారు. వీరిలో రాజేశ్ మ్యాగో (మేక్‌మైట్రిప్), మురుగవేల్ జానకిరామన్ (భారత్ మ్యాట్రిమోని), దీపక్ షెనాయ్ (క్యాపిటల్‌మైండ్) తదితరులున్నారు. పేటీఎంపై ఆర్బీఐ తీరు.. భారత్‌కున్న వ్యాపార అనుకూల ముద్రను దెబ్బతీసేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు పనిగట్టుకుని ఆర్బీఐతో గొడవలకు దిగడం సరికాదన్న భావన కూడా స్టార్టప్‌ల్లో కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ లేఖపట్ల ఫిన్‌టెక్ స్టార్టప్‌ల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని తెలుస్తున్నది. నిబంధనల్ని ఉల్లంఘించిందని పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ కొరడా ఝుళిపించిన విషయం తెలిసిందే. ఈ నెల 29 తర్వాత కస్టమర్ ఖాతాలు, డిజిటల్ వ్యాలెట్లలో ఏ రకమైన డిపాజిట్లను అంగీకరించవద్దని ఆంక్షలు పెట్టిన సంగతీ విదితమే. వచ్చే నెల ఆరంభంలో బ్యాంక్ లైసెన్స్‌నూ రద్దు చేస్తారన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దీంతో స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో ఒక్కసారిగా ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అంతేగాక పేటీఎం షేర్లపైనా ఈ ప్రభావం కనిపిస్తున్నది. 2 కోట్ల వ్యాపారులు, 30 కోట్ల కస్టమర్లూ అయోమయంలో పడ్డారు. 2009లో పేటీఎంను విజయ్ శేఖర్ శర్మ స్థాపించారు. 2015లో పేటీఎంకు పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ వచ్చింది. 2017 నవంబర్‌లో కార్యకలాపాలు మొదలయ్యాయి. పేటీఎం వ్యాలెట్‌ను ముకేశ్ అంబానీ నేతృత్వంలోని జియో ఫైనాన్షియల్ సంస్థ కొనబోతున్నదన్నది ఊహాగానమేనని పేటీఎం కొట్టిపారేసింది. ఈ ప్రచారం నిరాధారమైనదని, సత్యదూరమని అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించి ఏ రకమైన లావాదేవీలు జరుగలేదని స్పష్టం చేసింది. పేటీఎం వ్యాలెట్‌ను కొనేందుకు దాని మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్‌తో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ చర్చలు జరుపుతున్నదని సోమవారం వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం ఇవన్నీ వదంతులేనని పేటీఎం వెల్లడించింది. మరోవైపు జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా అలాంటిదేమీ లేదని సోమవారం రాత్రి పొద్దుపోయాక బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ)కి సమాచారమిచ్చింది. ఈ వ్యవహారంపై బీఎస్ఈ వివరణ కోరడంతోనే పైవిధంగా జియో ఫైనాన్షియల్ స్పందించింది. అయితే ఈ ఊహాగానాల మధ్య సోమవారం ట్రేడింగ్‌లో జియో ఫైనాన్షియల్ షేర్ విలువ 14 శాతం పుంజుకొని రూ.289 వద్ద ముగిసింది. ఇక ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం మార్కెట్ విలువ రూ.20,000 కోట్లకుపైగా(దాదాపు 43 శాతం) హరించుకుపోయింది. ప్రస్తుత పరిణామాలపై పేటీఎంతో మాట్లాడుతున్నట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పేమెంట్స్ విభాగం దేశీయ అధిపతి పరాగ్ రావు తెలిపారు. చాలా ఏండ్లుగా పేటీఎం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కలిసి పేమెంట్స్ ఎకోసిస్టమ్‌లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రావు పైవిధంగా చెప్పుకొచ్చారు. అయితే ఏం జరుగుతున్నదన్నది లోతుగా తమకు తెలియదన్న ఆయన వేచిచూసే ధోరణినే అవలంభిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఇదిలావుంటే సోమవారం జియో ఫైనాన్షియల్‌తోపాటు పేటీఎం వ్యాలెట్‌ను కొనుగోలు చేసే రేసులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా ఉన్నట్టు వార్తలు వచ్చినట్టు తెలిసిందే. పేటీఎం సంక్షోభం నేపథ్యంలో పెద్ద ఎత్తున దాని ప్రత్యర్థి సంస్థల యాప్‌లు డౌన్‌లోడ్ అవుతున్నాయి. పేటీఎం యూజర్లు ఇతర పేమెంట్స్ యాప్‌ల వైపు చూస్తుండటమే ఇందుకు కారణం. దీంతో ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్ యూపీఐ యాప్‌లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. కేవలం నాలుగు రోజుల్లో 10 లక్షలకుపైగా డౌన్‌లోడ్స్ జరిగినట్టు మార్కెట్ గణాంకాలనుబట్టి తెలుస్తున్నది. క్రితంతో పోల్చితే ఇది సుమారు 50 శాతం అధికమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి

# హవ్వ.. చెరువుల బండ్ కుదించి సుందరీకరణ పనులా?

**కోట్లు ఖర్చు చేసిన పూర్తికాని సుందరీకరణ పనులు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం**

**సుందరీకరణ పనుల్లో నాణ్యత శూన్యం...**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ల భూకబ్జా కోసమే సుందరీకరణ పనులు**

**అల్మాస్గూడ చెరువుల సుందరీ కరణ పనులను పరిశీలించిన కె.ఎల్.ఆర్**







బాలాపూర్, వార్త మిర్రర్ : అల్మాస్ గూడ గ్రామ పరిధి లోని కోమటికుంట ,పోచమ్మకుంట లకి సంబంధించి సుందరీకరణ పనులను మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అల్మాస్ గూడ లో పర్యటించిన ఆయన చెరువుల సుందరీకరణ పనులను పరిశీలించిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాల క్రితం బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా సుందరీకరణ పనులు చేపట్టిందన్నారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు.. ఒక సంవత్సరంలో సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పి, ఇప్పటివరకు పూర్తి చేయలేదని అన్నారు . మొదట రెండు చెరువుల సుందరీ కరణ పనుల కోసం రెండు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించి, మరో సంవత్సరం తర్వాత మరో రెండు కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వ పెద్దలు చెప్పారన్నారు. చెరువుల సుందరీకరణ పనుల కోసం ఎన్ని కోట్ల రూపాయలు మంజూరు చేశారు... ఎంత ఖర్చు చేశారన్నదానికి జవాబు దారి తనము లేకుండా పోయిందన్నారు. ఈ సుందరీకరణ పనుల్లో నాణ్యత లేదని కాంట్రాక్టర్లతో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ, కార్పొరేటర్లు అవినీతికి పాల్పడ్డారని, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ విషయాలన్నింటినీ అనేక విధాలుగా కలెక్టర్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించు కోలేదని చెప్పారు.. ఈ విషయాన్ని కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఇన్నేళ్లు అయినా ఇంకా సుందరీకరణ వాకింగ్ ట్రాక్ పూర్తి కాకపోవటం ఏమిటని అవాక్కు చెందిన ఆయన చెరువుల సుందరీకరణ పేరుతో చెరువుల పరిధిని కుదించటం దారుణమని మండిపడ్డారు. ఎఫ్ టీ ఎల్ పరిధి బఫర్ జోన్ లోపల బండ్ నిర్మించటం నేను ఎక్కడా చూడలేదని కిచెన్ గారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ విషయం లో సంబంధిత అధికారులతో మాట్లాడి విచారణ చేయించి ఇందుకు బాద్యులైన వారి పైన కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. సుందరీ కరణ పనుల్లో ఎటువంటి జాప్యం జరగకాకుండా ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోమటి కుంట ,పోచమ్మ కుంట ల సుందరీకరణమరియు, వాకింగ్ ట్రాక్ పనులు వెంటనే పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకుంటుందని కే ఎల్ ఆర్ అన్నారు . కోమటి కుంట ,పోచమ్మకుంట ,ఎర్రకుంట చెరువులు పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్ని కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ఆ పార్టీ నేతల కబ్జాలను వెలికి తీస్తామన్న ఆయన, అలాగే వారికి సహకరించిన అధికారులను భరతం పడతామని హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా గత పదేళ్లలో ప్రభుత్వ భూములను చాలా వరకు అప్పటి అధికార పార్టీ కి చెందిన వారు కబ్జా లు చేసారన్నారు. గత రెండు నెలల క్రితం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారుల పైన కఠినంగా వ్యవరిస్తోందని చెప్పారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల ను కబ్జా దారుల నుండి వెనక్కి తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇంటి స్థలాలు లేని పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ తెలియజేశారు . ఎవరైనా కాలనీల లో ఉండే పార్క్ స్థలాలను కబ్జా చేసినా వాటిని గుర్తించి వెంటనే పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి సంబంధిత కాలనీ అసోసియేషన్ వారికీ అప్పగిస్తామని కే ఎల్ ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లారెడ్డి ,మల్గారి శ్రీధర్ రెడ్డి ,రామిడి శ్రీనివాసరెడ్డి డి .శ్రీను గౌడ్ వెంకటరెడ్డి ఓ బి ఆర్ రవికాంత్, రామిడి కృష్ణారెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల కనుసనల్లో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం

**జిహెచ్ఎంసి ఆదాయానికి లక్షల్లో గండి**

**విఎల్టి లేదు,అనుమతులు లేవు**

**నెలకు వేలకు వేల అద్దె**

**లక్షలాది రూపాయలతో భారీ షెడ్డు నిర్మాణం**

**మాజీ ప్రజా ప్రతినిధి నిర్వాకం**





కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి06:కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శశికాంత్ నగర్ కాలనీలో జనవాసాల మధ్య అక్రమంగా భారీ షెడ్యూల్ నిర్మాణం జరుగుతున్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సుమారు 600 గజాల స్థలంలో ఇలాంటి అనుమతులు లేకుండా జిహెచ్ఎంసి ఆదాయానికి లక్షలాది రూపాయలు గండి పడుతున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబుని వారు ప్రశ్నిస్తున్నారు. విఎల్టి సైతం చెల్లించని స్థలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి భారీ షెడ్డు నిర్మాణం జరుగుతుంటే తీసుకోవడంలో ఎందుకు జంకుతున్నారని వారు నిలదీస్తున్నారు.అతి సామాన్యుడు అనుమతులు లేకుండా చేపట్టే చిన్న నిర్మాణంపై కొరడా జులిపించే టౌన్ ప్లానింగ్ అధికారుల కంటికి ఈ నిర్మాణం కనిపించడం లేదా అని వాపోతున్నారు.సామాన్యులకు ఒక న్యాయం,మాజీ ప్రజాప్రతినిధులకు ఒక న్యాయమా ఇదేమి తీరని టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరును తప్పుపడుతున్నారు. అధికారులకు ఎలాంటి వత్తిడి ఉన్నా చిన్నచితకా నిర్మాణం అయితే వదిలిపెట్టొచ్చేమో గాని ఇంత పెద్ద భారీ షెడ్యూల్ నిర్మాణాన్ని ఏ విధంగా వదిలిపెడతారని,జిహెచ్ఎంసి కి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయాన్ని నష్టపోతు స్థల యజమానికి ఏటా లక్షలాది రూపాయల ఆదాయాన్ని పరోక్షంగా కల్పిస్తున్నారని,జన వాసుల మధ్య నిర్మిస్తున్న భారీ షెడ్ వల్ల కాలనీలో భవిష్యత్తులో తలెత్తే సమస్యలు అధికారులకు పట్టవా అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిహెచ్ఎంసి కమిషనర్, సిసిపి,జోనల్ కమిషనర్,జోనల్ సిపి,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందించి శశికాంత్ నగర్ కాలనీలో జనాభాసుల మధ్య జరుగుతున్న అక్రమ భారీ షెడ్డు నిర్మాణాన్ని తొలగించాలని కోరుతున్నారు.



## 72 వేల పైకి సెన్సెక్స్

ముంబై, ఫిబ్రవరి 6: దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. ఐటీ రంగ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడం, అంతర్జాతీయ మార్కెట్లు ఆశాజనకంగా ఉండటం సూచీలకు కలిసొచ్చింది. ఒక దశలో 500 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 454.67 పాయింట్లు అందుకొని 72,186.09 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లలో 19 షేర్లు లాభపడగా, 11 షేర్లు నష్టపోయాయి. 157.70 పాయింట్లు పెరిగిన నిఫ్టీ 21,929.40 వద్ద నిలిచింది. దీంతో మదుపరుల సంపద అమాంతం పెరిగింది. మార్కెట్లు ర్యాలీ కొనసాగించడంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల విలువ రూ.4.21 లక్షల కోట్ల సంపదను పోగేసుకున్నారు. బీఎస్ఈలో లిస్టైన కంపెనీల నికర విలువ రూ.4,21,755.4 కోట్లు పెరిగి చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.3,86,83,2870.93 కోట్లకు చేరుకున్నాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, మారుతి, విప్రో, లార్సెన్ అండ్ టుబ్రో, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్బీఐ, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, పవర్ గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐటీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్‌లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ అత్యధికంగా 3 శాతం పెరగగా, ఐటీ 2.94 శాతం, టెక్ 2.74 శాతం, టెలికమ్యూనికేషన్, ఎనర్జీ, ఆటో, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, యుటిలిటీస్, పవర్, బ్యాంకింగ్ రంగ సూచీలు నష్టపోయాయి.



## భజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

వార్త మిర్రర్ మల్లాపూర్ ఫిబ్రవరి 06:మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో భజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ నూతన గ్రామ కమిటీ విశ్వహిందూ పరిషత్ జగిత్యాల్ జిల్లా కార్యదర్శి గజం రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.భజరంగ్ దళ్ గ్రామ సంయోజక్ గా బుర్రి వెంకటేష్ ,భజరంగ్ దళ్ మండల సహా సంయోజక్ ( కో కన్వీనర్) గా ఉరుమడ్ల శ్రీధర్,గ్రామ సహా సంయోజక్ గా కొత్తపల్లి నవీన్, జక్కుల రాకేష్,గో రక్షా ప్రముక్ గా కడ అనిల్ విశ్వహిందూ పరిషత్ గ్రామ అధ్యక్షుడు గా ఇట్టేడి సాగర్,ఉపాధ్యక్షుడు గా మారుతి ,కార్యదర్శిగా పెండెం వినయ్, గ్రామ నూతన కమిటీ గా ప్రకటించడం జరిగింది కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా భజరంగ్ దళ్ జిల్లా గోరక్షా ప్రముక్ పల్లికొండ వెంకటేష్, భజరంగ్ దళ్ మల్లపూర్ మండల సంయోజక్ (కన్వీనర్) బండి జైపాల్, విశ్వహిందూ పరిషత్ మండల ఉపాధ్యక్షుడు చిలివేరి నవీన్,మల్లారపు వేణు,కటికే మహేష్, మల్లేష్, రాజాతిరుపతి, వినయ్,లక్ష్మన్, శేఖర్, మహేష్,రాకేష్,రాజేందర్,శేఖర్,ఆనంతరెడ్డి,బుర్రి మహేష్,విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆంజనేయ స్వామి బ్రహ్మోత్స వాలల్లో పాల్గొన్న సీఎల్ శ్రీనివాస్ యాదవ్

ఆమనగల్ . వార్త మిర్రర్ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్. పార్టీ సీనియర్ నాయకులు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్.ఆంజనేయ స్వామి మూలవిరాట్టు విగ్రహాన్ని మూడ వీదులో ఊరే గింపు సందర్భంగా స్వామి వారి పల్లకి సేవ మోసి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులైన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితమైన దేవుడు.కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న అభయాంజనేయ స్వామి వారు. స్వామివారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ప్రజలు స్వామివారిని దర్శించుకుని స్వామి అనుగ్రహానికి పాత్రులు అవుతున్నారు ఆయన అన్నారు స్వామి భక్తులు. అలాగే అభయ ఆంజనేయ స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని. ఇక్కడున్న రైతులు పాడిపంటలతో కళకళలాడాలని స్వామి వారి అనుగ్రహం నిత్యం ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.ఈ కారకార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ నాగోజి. కృష్ణ గౌడ్. రెపాని శ్రీను. మాజీ సర్పంచ్ బోసు వెంకటయ్య. నరేందర్ గౌడ్.విష్ణు వర్ధన్ యాదవ్. కల్వకోలు యాదగిరి. జంగయ్య. రాజు వట్టెల శేఖర్ యాదవ్. శ్రీశైలం. గురవయ్య. మాధవ చారి. యాదయ్య. విజేందర్. తదితరులు పాల్గొన్నారు



## సింగరాయ జాతర బందోబస్త్ ఏర్పాట్ల పరిశీలన హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 6సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్లపల్లి–కూరెల్ల గ్రామాల మధ్య గల శ్రీ ప్రతాప సింగరాయ లక్ష్మి నరసింహస్వామి జాతర,ఈ నెల 9న జరుగుతున్నందున బందోబస్త్ ఏర్పాట్లను ఈరోజు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ ,కోహెడ ఎస్సై తిరుపతి లు కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా టెంపుల్ పరిసరాలు ,క్యూ లైన్ల ఏర్పాట్లు ,పార్కింగ్ ప్రదేశాలు ,జాతరకు వెళ్లే దారులు,స్నాన ఘట్టాలు,వాగు ఏరియా మొదలగునవి పరిశీలించి ,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించడం జరిగింది.ఇతర డిపార్ట్మెంట్స్ తో కలిసి,ప్రజల సహకారంతో జాతర ప్రశాంతంగా జరిగేలా తగు భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్సై తిరుపతి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అశోక్ చారి కుటుంబానికి అండగా ఉంటాం స్నేహితులు గ్రామ యువత

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ :

నారాయణపూర్ మండల వాయిల్లపల్లి గ్రామానికి చెందినకాసోజు అశోక్ చారి,గ్రామంలో ఎలక్ట్రిషన్ గా, ట్రాక్టర్ డ్రైవర్ గా గ్రామ పంచాయతీ సిబ్బందిగా పనిచేస్తూ అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ ఎప్పుడు కూడా నవ్వుతూ ఉండే తమ్ముడు ఇలా అర్ధాంతరంగా జీవితాన్ని ముగిస్తాడాని ఎవరు ఊహించలేదు.కావున వారి ఆత్మకి శాంతి చేకూరాలని మరొక్కసారి కోరుకుంటూ నిరుపేద పేదరికంలో ఉన్న అశోక్ కుటుంబాన్ని అందరం కలిసి ఆదుకోవాలని సదుద్దేశంతో అశోక్ కుటుంబానికి అండగా ఉందామని వాట్సాప్ లో మెస్సేజ్ పెట్టగానే స్పందించి 72,000 రూపాయలు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వేసిన గ్రామ పెద్దలకు ,ఉద్యోగులకు, యువకులకు పేరు, పేరున అశోక్ చారి కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.. గ్రామ యువత.




## నహీం పేరు చెప్పి మా ఫ్లాట్లను దౌర్జనంగా లాక్కున్న దయాకర్ రెడ్డి

### ప్లాట్ల దగ్గరికి వస్తే చంపేస్తామని బెదిరింపులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ ముందు డివిఆర్ వెంచర్ బాధితుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో డివిఆర్ వెంచర్ ఉన్నది మేము మొత్తం 121 మంది బాధితులం, వడపర్తి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 503, 507, ,509, 510, 521, 522, 523, 524, 530,532, మొదలగు సర్వేనంబర్ లలో మొత్తం 14.20 ఎకరాల భూమి లో ప్లాట్ ని చేసి డి వి ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ యజమాని వెంకటేశ్వర్లు హైదరాబాద్ గారి నుండి వడపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్లాట్లను మేము రిజిస్ట్రేషన్ చేసుకున్నాము, వెంకటేశ్వర ద్వారా మాకు రిజిస్ట్రేషన్ అయిన భూములను, ఈదులకంటి దయాకర్ రెడ్డి తండ్రి రంగారెడ్డి మర్యల గ్రామస్తుడు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నాడు, భూమికి రైతుబంధు కూడా పొందుతున్నాడు, అతను దొంగ పట్టా పొందిన పాస్ బుక్ సర్వేనెంబర్ 30050030689 మేము అతను పట్టా చేసుకున్న విషయం మాకు తెలియదు, మేము ప్లాట్ వద్దకి వెళితే అక్కడ మా ప్లాట్ యొక్క హద్దు రాళ్ళను కూల్చి,మా ప్లాట్ చూడు ఫైన్సింగ్ వేసి ఉన్నది ,ప్లాట్ దగ్గరకి వెళ్ళినవ్వకుండా దయాకర్ రెడ్డి తన అనుచరులతో మా మీదికి దాడులకు దిగుతున్నాడు, నహీం పేరు చెప్పి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, తేదీ 25-12024 రోజున కూడా మేము మా ప్లాట్ దగ్గరికి వెళ్ళగా మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉన్నది, మేము అక్కడికి వెళ్తే అతను అందుబాటులో లేదు, ఇట్టి విషయాన్ని బోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో మరియు కలెక్టర్ గారికి డీసీపీ గారికి మేము ఫిర్యాదు చేయడం జరిగింది. కావున మా యందు దయ తలచి మా యొక్క న్యాయం అయిన ప్లాట్స్ ని మాకు ఈ ఇప్పించగలరని, దయాకర్ రెడ్డి గతంలో అనేక కేసులు కూడా అతని పైన ఉన్నాయి, మాది నాన్ లోకల్ కాబట్టి మమ్మల్ని చంపేస్తాం అని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, కావున అక్రమంగా పట్టా చేయించుకున్న దయాకర్ రెడ్డినీ అదేవిధంగా డివిఆర్ వెంచర్ యజమానియా వెంకటేశ్వరరావు మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని మనవి, దయాకర్ రెడ్డి మమ్మల్ని ఇంకొకసారి ప్లాటు దగ్గరికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నాడు, నాకు రాజకీయ నాయకుల అండదండ ఉంది మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పు అని మమ్మల్ని అనేక విధాలు ఇబ్బంది పెడుతున్నారు, అదే విధంగా అతనిపై చర్యలు తీసుకొని 121 మంది బాధితులమైన మాకు న్యాయం చేయగలరని బాధితులు వేడుకున్నారు, బాధితులకు న్యాయం జరిగేంతవరకు వాళ్ళ పక్షాన పోరాడుతాం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ తెలిపారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, సంధార్ నాయక్, మరియు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## శ్రీ మహాదేవ స్వామి ఆలయ నూతన సలహాదారుడు రాచమడుగు శ్రీనివాస్ రావుకు సన్మాన కార్యక్రమం

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 06జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామ వాస్తవ్యుడు రాచమడుగు శ్రీనివాస్ రావు ను కోరుట్ల పట్టణ శ్రీ మహాదేవ ఆలయ నూతన కమిటీ సలహాదారుగా ఎన్నుకున్న సందర్భంగా వారి మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ నూతన సలహాదారు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ముందుగా నన్ను ఈ ఆలయ కమిటీకి సలహారునిగా నియమించినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అలాగే నాకు ఎల్లవేళలా అండగా ఉంటు, నా శ్రేయస్సును కోరుకునే నా మిత్రబృందానికి ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అలాగే ఈ ఆలయం 12వ శతబ్దం లో నిర్మించారని,సుమారుగా 800 సంవత్సరాలకు చెందినదిగా చరిత్రకారులు శిల పైన లిఖించినట్లు ఆనవాళ్లు ఇప్పటికి ఉన్నాయన్నారు. అలాగే కమిటీ సభ్యులు నాపైన ఉంచిన నమ్మకంతో ఆలయ అభివృద్ధి కోసం పాటుపడతనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్. జీవన్ కుమార్,రియలఎస్టేట్ వ్యాపారావేత్త ఎన్నమనేని బాలాజీ రావు, మాజీ పాక్స్ డైరెక్టర్ బెల్లాల సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు వర్దినేని రాజేశ్వర్ రావు, ప్రముఖ వ్యాపారావేత్త బండి మురళి, తెలంగాణ జాగృతి నాయకులు చెన్నమనేని కర్ణాకర్ రావు,హేమ శ్రీ కార్స్ ప్రోప్రైటర్ తీగల శోభన్ రావు,ప్రముఖ టూర్స్ అండ్ ట్రావెల్స్ వేత్త అన్నమనేని సతీష్ రావు, సంజీవని హాస్పిటల్ ల్యాబ్ అధినేత రుద్ర సురేష్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ బెజ్జంకి శ్రీనివాస్ రావు, డాక్టర్. బండి రవి కుమార్, ప్రముఖ వ్యాపారి బెజ్జంకి శ్రీధర్ రావు, పత్రిక మిత్రులు తీగల రఘుపతి రావు, నీలగిరి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా పశుగణాభివృద్ది సంస్థ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి మహేందర్ రెడ్డి దంపతుల అహంకార ధోరణితో నే పార్టీ వీడుతున్నట్లు ప్రకటించిన పిచ్చిరెడ్డి.పిచ్చిరెడ్డితో పాటు మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ మోతే పూలమ్మ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి భిక్షం, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన లింగం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నరసింహ కూడా పార్టీ సభ్యత్వానికి రాజీనామా ...



## పల్లెకు పోదాం పదండి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

మహేశ్వరం ఫిబ్రవరి 8 వార్త మిర్రర్ ప్రతినిధి : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని అమీర్పేట్ గ్రామంలో పల్లెకు పోదం పదండిఅనే కార్యక్రమంలో భాగంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పాల్గొనడం జరిగింది అనంతరం గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు తరువాత పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం తీసుకొచ్చిన పథకలు వారికి వివరంగా చెప్పడం జరిగింది రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలు అందరూ కూడా పనిచేయాలని చెప్పారు గ్రామంలో ఉన్న బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికీ మన ప్రభుత్వం యొక్క కార్యక్రమలు మరియు నరేంద్ర మోడీ గురించి చెప్పాలి అని వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చ సభ్యులు పాపయ్య గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, మహేశ్వరం మండల అధ్యక్షుడు మాధవ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య,జిల్లా మహిళా మోర్చ అనిత, అమీర్ పేట గ్రామ సర్పంచి శ్రీశైలం గౌడ్, జిల్లా నాయకులు, మండల నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జ్, బూత్ అధ్యక్షులు మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బా మోడల్ స్కూల్ హాస్టల్లను అధికారులు ప్రజా ప్రతినిధులు సందర్శించాలి

### సిపిఎం పార్టీ డిమాండ్




వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 6యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ కస్తూర్బా గాంధీ పాఠశాల మోడల్ స్కూల్ హాస్టల్ లను ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే సందర్శించి విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్ల వార్డెన్ లా యొక్క నిర్లక్ష్యం మూలంగా భువనగిరిలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.మంగళవారం రోజున పత్రిక ప్రకటన ద్వారా అధికారులను డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా వివిధ రకాల సంక్షేమ హాస్టల్స్ కస్తూర్బా గాంధీ పాఠశాలలు మోడల్ స్కూల్లో భాగమై ఉన్న హాస్టల్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వారికి అన్ని రకాలుగా అవగాహన కల్పించే విధంగా తక్షణ చర్యలు జిల్లా మండల స్థాయిఅధికారులు,ప్రజా ప్రతినిధులు హాస్టల్లను సందర్శించి వారికున్న సమస్యల్ని వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం డిమాండ్,చేస్తుందన్నారు అనేక సంవత్సరాలుగా హాస్టల్లో సౌకర్యాలు లేవని ఎన్నిసార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేసిన గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన సుదూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచించి తగిన కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి అన్ని రకాల అవగాహన తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## నేతాజీ యువజన మండలి సభ్యుడు మాటురీ గణేష్ కు ఆత్మకూర్ (ఎం) పోలీస్ అసోసియేషన్ తరపున ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన నేతాజీ యువజన మండలి సభ్యుడు మాటూరి గణేష్ (గంట) తండ్రి ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండడంతో మా ఆత్మకూరు(ఎం) పోలీస్ అసోసియేషన్ తరపున ఆరే శ్రీకాంత్ 5000రూ...ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.అదే విధంగా స్థానికంగా ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న,నిరుద్యోగ యువతకు మరియు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మల్లం రమేష్ మేకపోతుల స్వామి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, దొంతరబాయిన భాస్కర్, సభ్యులు తవిటి రాజు, కమిటికారి లల్లు, స్వామి,రమేష్ పాల్గొన్నారు.



## శివమాల దారులకు అన్నదానం చేసిన ఆర్ఎంపీ వైద్యులు శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజు శివమాల దారులకు ఆర్ఎంపీ వైద్యులు శుస్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నేత దంపతులు అన్నసంతర్పణ చేశారు.



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి అని దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 16వ తేదీన జరుగు దేశ వ్యాప్తంగా సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. సోమవారం రోజున భువనగిరిలోని సుందరయ్య భవనంలో అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అంగ్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుబూరుగు స్వప్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదని అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా గ్రాడ్యుటీ చెల్లింపు తదితర సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నదని పైగా ఐసిడిఎస్ కు బడ్జెట్ తగ్గించి ఐసిడిఎస్ నిరీవీర్యం చేస్తున్నదని ఏళ్ల తరబడి పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లను ఆయాలను పర్మినెంట్ చేయడం లేదని వెట్టిచాకిరి చేయించు కుంటున్నాదని అంగన్వాడి సెంటర్ రూము రెంటులు సకాలంలో వేతనాలు చెల్లించకుండా టి ఏ డి ఏ లు చెల్లించకుండా అంగన్వాడి సెంటర్ల కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా కాళీ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని అదేవిధంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలు తీసుకొస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో టీచర్లు ఆయాలు ప్రజలు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శి మాయ కృష్ణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమా కుమారి నాయకులు రుక్మిణి భాగ్య పద్మ అంజమ్మ ప్రమీల సోమేశ్వరి మంజుల ప్రమిళ జంగ మ్మ సరిత మహేశ్వరి కల్యాణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 200 రోజులు పెంచాలి ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :ఉపాధి హామీ పని దినాలను వంద రోజుల నుంచి రెండు వందల రోజులకు పెంచాలి అని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు.మంగళవారం రోజు ఐద్వా ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను వంద రోజుల నుండి రెండువందల రోజులకు పెంచాలని అభయ హస్తం డబ్బులను వాపస్ ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను వంద రోజుల నుంచి రెండువందల రోజులకు పెంచాలని వారికి రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని పట్టణాలకు విస్తరింప చేయాలని పనిచేసే ప్రదేశాలలో వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే డ్వాక్రా మహిళల కోసం 2009 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టింది, 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళల వద్ద సంవత్సరానికి 365 రూపాయలు వసూలు చేసింది. కానీ ఈ పథకాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని గాలికి వదిలేసి పేద మధ్యతరగతి ప్రజలను ముఖ్యంగా మహిళలను మోసం చేసిందని వారన్నారు. గత ప్రభుత్వం మహిళలు చెల్లించిన డబ్బులు మాత్రం చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిందని తక్షణమే బకాయి పడ్డ అభయహస్తం డబ్బులను నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల బ్యాంకు అకౌంట్లో జమ చేసి వీరిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గత మూడు సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే మంజూరు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి ,పట్టణ ఉపాధ్యక్షురాలు మాయ రాణి పట్టణ నాయకురాలు, సునీత తదితరులు పాల్గొన్నారు.



## మోతె పిచ్చి రెడ్డి రాజీనామా తో ఆత్మకూరు(ఎం) భారస పార్టీకి పట్టిన దరిద్రం పోయింది:- కూరేళ్ల గ్రామశాఖ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామం మంగళవారం రోజు రాజీనామా చేసిన భారస జిల్లా సీనియర్ నాయకులు మోతె పిచ్చిరెడ్డి వల్ల మండలంలోని భారస పార్టీకి పట్టిన దరిద్రం పోయినట్లే అని భారస కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి వర్గానికి చెందిన వాళ్ళు బారాస పార్టీలో ఎదుగుదలను వద్దు అనే ఉద్దేశ్యంతో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నిల్లో భారస వ్యతిరేక వ్యక్తులను ప్రోత్సాహం అందించాడు,అంతేకాకుండా గత ఎమ్మెల్యే ఎన్నికల్లో నువ్వు ఎన్నికలు రేపు అనగా ఎవరితో రైస్ మిల్లులో మీరు పెట్టిన మీట్టింగ్ మాకు తెలియనివా,కేవలం అధికార దాహం తో పని చేసావు కానీ పార్టీకి అభివృద్ధి కోసం మాత్రం పనిచేయలేదు. ఇతను 2018 నుండి ఏ రోజు కూడా పార్టీ అభివృద్ధి కోసం పనిచేయలేదు. ఈ రోజు తను గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుణ్యానా పదవులు పొంది లీడర్ గా ఎదిగి నేను ఏదో పెద్ద లీడర్ ప్రచారం చేసుకుంటున్నారు. భారస పార్టీ విధేయులుగా పనిచేసిన ఎవ్వరు కూడా తన వెంట వెళ్ళలేదు అని నేను మీడియాకు తెలుపుతున్నాను, తను వెళ్ళటం వల్ల పార్టీకే లాభం కానీ నష్టం లేదు అని తెలియజేస్తున్నాను.



## బిఆరెస్ పార్టీ నాయకులు మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు- ప్రభుత్వవిప్ అలేరు ఎమ్మెల్యేబీర్ల ఐలయ్యగారు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వాక్యాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఖండించారు.యాదగిరిగుట్ట లోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే సీఎం రేవంత్ పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య...ఆరోపించారు.కాంగ్రెస్ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు.....ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికే నాగార్జున సాగర్ వద్ద గొడవ సృష్టించారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని అన్నారు



## శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పుడమి సాహితీ పురస్కార గ్రహీత దామోదర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శ్రీ రామ లింగేశ్వర నాట్య కళా మండలి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పైళ్ళ దామోదర్ రెడ్డిని గౌరవంగా సన్మానించి ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య . మండలంలో నాటక కళా రంగంలో తనదైన శైలిలో ప్రత్యేక స్థానాన్ని పొందిన సీనియర్ కళాకారుడు మండల కేంద్రానికి చెందిన పైళ్ళ దామోదర్ రెడ్డి ఇటీవల పుడమి సాహితీ వేదిక ద్వారా పురస్కారాన్ని అందుకోగా నేడు వారు స్థానిక శ్రీరామ లింగేశ్వర నాట్య కళా మండలి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రదేశ్ ఫిషర్మెన్ కాంగ్రెస్ మండల శాఖ నియామక పత్రాలను అందచేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , మరియు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ , అఖిల భారత కాంగ్రెస్ ఫిషరీస్ చైర్మన్ ఆర్మ్ స్ట్రాంగ్ ఫెర్నాండో, సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి మెట్టు సాయి కుమార్, జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ సామల ధర్మరాజు ముదిరాజుల ఆశీస్సులతో నూతనంగా నియామకం అయిన మండల కాంగ్రెస్ ఫిషర్ మెన్ కమిటీకి నియామక పత్రాలు అందచేసిన ప్రభుత్వ విప్ ఆలేరు నియోజక వర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య .నియామక పత్రాలు అందుకున్న వారు మండల కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ గా ఎద్దు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మరియు వైస్ చైర్మన్ దండు రమేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీగా సోమనబోయిన సత్తయ్య ముదిరాజ్, సెక్రటరీగా చామకూర ఉపేందర్ ముదిరాజ్, మెంబర్ లుగా బెజ్జరబోయిన బాలయ్య ముదిరాజ్, ఆకుల నర్సయ్య ముదిరాజ్, సారగండ్ల లక్ష్మయ్య ముదిరాజ్, అన్నెబోయిన నరేష్ ముదిరాజ్, ఎల్లబోయిన రమేష్ ముదిరాజ్, ఎల్లబోయిన కుమార్ ముదిరాజ్, కల్వల నర్సింహా ముదిరాజ్ . నియామక పత్రాలు అందుకున్న అందుకున్న వారు సహకరించిన వారి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్ మెన్ వైస్ చైర్మన్ జయరాములు, గౌరవ అధ్యక్షులు బండారి నారాయణ, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,వైస్ చైర్మన్ బాశబోయిన పద్మ పాపయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, జిల్లా నాయకులు తవిటి నర్సి రెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లా రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు పైళ్ళ దామోదర్ రెడ్డి , లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## సిరికొండ పాక్స్ చైర్మెన్ గా గడ్డం జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 06

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో గల సింగిల్ విండో చైర్మెన్ చుక్క దేవరాజం పైన కమిటీ సభ్యులు సోమవారం రోజున అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. ఈ తీర్మానంలో చుక్క దేవరాజం కు వ్యతిరేకంగా 09 మంది డైరెక్టర్స్ ఓటు వేయడంతో పదవిని కోల్పోవడం జరిగింది. అనంతరం నూతనంగా మంగళవారం రోజున గడ్డం జీవన్ రెడ్డిని చైర్మెన్ గా 09 మంది డైరెక్టర్స్ ఎన్నుకున్నారు.దింతో జిల్లా సహకార సభ్యులు జీవన్ రెడ్డి కి చైర్మన్ గా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతుగా నిల్చిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లా వీరేందర్ గౌడ్

వార్త మిర్రర్ ఫిబ్రవరి 8 : ప్రముఖ సినీ నటులు దేవేందర్ గౌడ్ సన్నిహితులు అయిన మెగాస్టార్ శ్రీ చిరంజీవి ని వారి నివాసంలో కలిసి కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో రెండవది ఐన పద్మ విభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగినది.అలాగే దేవేందర్ గౌడ్ గారితో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆయన మాతో ఎంతో ఆత్మీయంగా ముచ్చటించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది అని వీరేందర్ గౌడ్ పేర్కొనడం జరిగినది



## జాతీయ సేవ పథకంలో భాగంగా కథలాపూర్ మండలం లో పశు వైద్య శిబిరం

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 06

జగిత్యాల జిల్లా మంగళవారం రోజున పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాల కోరుట్ల, పశు వైద్య,పశుసంవర్ధక శాఖ జగిత్యాల జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా కథలాపూర్ మండలంలోని బొమ్మెన, తాండ్రియాల్, గంబీర్ పూర్ గ్రామాలలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించబడినది. ఈ శిబిరంలో 145 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు,గర్భకోశ వ్యాధులకు సంబంధించిన చికిత్సలను, 276 మెడిసిన్ చికిత్సలను, 5 శస్త్ర చికిత్సలను నిర్వహించడం జరిగినది. గంభీర్ పూర్ గ్రామంలో మండల ఎంపీపీ.జవాజి రేవతి, తాండ్రియాల్ గ్రామంలో వైస్ ఎంపీపీ. గండ్ర కిరణ్ రావు, బొమ్మెన గ్రామంలో ఎంపీటీసీ నక్క లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ శిబిరాలను ప్రారంభించారు. ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కథలాపూర్ మండలంలో శిబిరాలను ఏర్పాటు చేసి వివిధ సేవలను అందిస్తున్న యన్ యస్ యస్ బృందానికి అభినందనలు తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ ఆచార్య తక్కల్లపల్లి మాధవ రావు మాట్లాడుతూ కళాశాల నుండి అందించబడుతున్న వివిధ సేవలను రైతులకు వివరించడం జరిగినది. ఎన్ ఎస్ ఎస్ కోవర్డినేటర్స్ డాక్టర్ అంబిక, డాక్టర్ పరశు రాములు, డాక్టర్ సురేశ్ గార్లు పశువుల పోషణ, ఖనిజ లవణ మిశ్రమం, అవులలో పిండ మార్పిడి ద్వారా మేలు జాతి దూడల ఉత్పత్తి కృత్రిమ గర్భధారణ వంటి అంశాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు పశువులలో ప్రభలే వివిధ వ్యాధులు వాటి నివారణ చర్యలు, నూతన యాజమాన్య పద్ధతులు,వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, నట్టల మందులు, వివిధ వ్యాధులకు సంభందించిన మందులను ఉచితంగా పంపిని చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పశు వైద్యాధికారులు డాక్టర్ అంకం శ్రీనివాస్, డా. దివ్య శ్రీ, సిబ్బంది రాజ్కుమార్, ఆజాం, వెటర్నరీ అసిస్టెంట్ కట్కామ్ రమేష్, నయీం, శేఖర్, రసూల్, పశు వైద్య కళాశాల అధ్యాపకులు డా సాకారం, డా. వెంకటేశ్వర్లు, డా. అరుణ కుమారి, డా. మూర్తి, డా. రాంబాబు, డా. మిశ్రా, డా. జగన్ మోహన్ రెడ్డి, డా. వినయశ్రీ, డా. వినయ షీలా, డా. రజియా, డా. ప్రియాంక, డా విశాల్, డా.రాజ వర్ధన్, డా అనీల్, డా. రవి, డా. అనిత, డా. రమ్య మరియు 67 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు రైతులు నుండి వస్తున్న స్పందనపై సంతోషంగా ఉందని తెలిపారు.

## బాల్క సుమన్ దిగజారుడు రాజకీయాలను మానుకోవాలి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూసుకూరి లింగస్వామి



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 06యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పుసుకూరి లింగస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూచెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.బాల్క సుమన్ వ్యవహార శైలిపై లింగస్వామి తీవ్రంగా స్పందించారు. బిఆర్ఎస్ నేతల మాటలు తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు.ప్రజాస్వామ్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మనిషిలాగ మాట్లాడుతూ బ్రతకాలని సూచించారు.బాల్క సుమన్ ఇంకోసారి వింత జంతువు లాగా ప్రవర్తించి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై అసభ్యంగా మాట్లాడే బాల్క సుమన్ లాంటి నేతలకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే బాల్క సుమన్ ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## మేడారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న వార్త మిర్రర్ ప్రతినిధుల బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆసియా ఖండంలోనే ప్రసిద్ధి గాంచిన సమ్మక్క సారాలమ్మ వనదేవతల మహా జాతరని సందర్శించి సమ్మక్క సారాలమ్మ లకు బంగారం ముక్కులను సమర్పించి వనదేవతల ఆశీర్వచనాలు తీసుకున్న వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధులు గొల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్ ,ఎల్బీనగర్ సగర సంఘం నాయకులు సూదం శేఖర్ సాగర్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అక్కనపల్లి వీరయ్య, రాజీవ్ గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్, అక్కనపల్లి వినయ్ కుమార్,, తదితరులు వన దేవతల మొక్కులు తీర్చుకున్నారు

# ప్రభుత్వాలు మారిన అమ్మాయిలపై అఘాయిత్యాలు ఆగటం లేదు

## ఏబీవీపీ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నోముల దీప్తి.



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 06యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల బాలికల ఎస్.సి హాస్టల్లో 10వ తరగతి విద్యార్థినిలు భవ్యశ్రీ,వైష్ణవి ఆత్మహత్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ%శీ% సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నోముల దీప్తి అన్నారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ భువనగిరిలో 10వ తరగతి విద్యార్థినిల ఆత్మహత్యల విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం తీరు విచారకరం,ఈ ఘటన జరిగి 2 రోజులు కావస్తున్న ప్రభుత్వం నుంచి సరియైన స్పందనకొరవడింది.ఆత్మ హత్య అంటూ చెప్తున్న హాస్టల్ వార్డెన్ శైలజ,హాస్టల్ బ్యూటర్ భువనేశ్వరి,బాలికల ఉన్నత పాఠశాల పీఈటి ప్రతిభ,ఆటో డ్రైవర్ఆంజనేయులు,వంట మనిషి సుజాత ల తీరుపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇరువురు విద్యార్థిని లు చనిపోయిన రెండు గంటల తర్వాత పోలీసు వారికి,మరో రెండు గంటల తర్వాత విద్యార్థినుల తల్లిదండ్రులకు హాస్టల్ సిబ్బంది సమాచారాన్ని చేరివేసిన తీరు చూస్తుంటే ఇది ఆత్మహత్య కాదు హత్య నన్న ఆరోపణలకు బలం చేకూరుస్తుంది.హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థినుల ఒంటిపై గాయాలు ఎందుకు ఉన్నాయి అనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలి.నేటి ప్రభుత్వం కూడా ఈ విషయాలపై దృష్టి సారించి దర్యాప్తు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. “ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు”అంటూ చెప్పే మన తెలుగు రాష్ట్రాల్లో ఆడపిల్లల జీవితాలను చీకటి మయం చేస్తూ వారిపై హత్యలు,హత్యలను ఆత్మహత్యలు గా మార్చే తీరు అంతకంతకు పెరుగుతూ ఉన్న మన ప్రభుత్వాల తీరు మాత్రం పేపర్లకే పరిమితం అవుతుంది. వారికి ఓట్లు మీద,వారి పదవులను కాపాడుకోవడంలో ఉన్న శ్రద్ధ చదువుకుంటున్న ఆడపిల్లల యొక్క జీవితాల రక్షణ మీద లేదేమో అన్నట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వ తీరు ఉంది.పేద కుటుంబంలో పుట్టి మంచిగా చదువుకొని కుటుంబానికి, సమాజానికి మంచి పేరుతీసుకురావాలనుకున్న ఇద్దరి ఆడపిల్లల యొక్క జీవితం 15 సంవత్సరాల లోనే ఆగిపోయి వారి కుటుంబాన్ని శోక సముద్రంలో ముంచి వేసింది.ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకునే పిల్లలకు మౌలిక సదుపాయాలతో పాటు ఆడపిల్లలకు రక్షణ కూడా లేనటువంటి పరిస్థితి మనం రాష్ట్రంలో కనిపిస్తా ఉంది.ఆడపిల్లలు ఇంట్లో ఉంటే చదువు ఆగిపోతుంది అదే హాస్టల్స్ లో ఉండి చదువుకోవాలి అనుకుంటే కొంత మంది హాస్టల్స్ సిబ్బంది ప్రవర్తన కారణంగా ప్రాణమే పోతుంది ఏమో అనే దానికి ఈ ఘటన దారి తీస్తుంది.రాత్రి సమయంలో ఆడపిల్లల హాస్టల్స్ లోకి అబ్బాయిలు రాకూడదనే విషయాన్ని మరిచి రాత్రి సమయంలో హాస్టల్సోకి వచ్చిన ఆటో డ్రైవర్ ఆంజనేయులు,తనకు సహకరించిన ఇతర సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆటో డ్రైవర్లు ఈ హాస్టల్స్ లోకి రాత్రి సమయంలో వస్తున్నారని ఇదివరకే కంప్లైంట్ ఇచ్చిన దీనిపై ఎటువంటి స్పందన లేకుండా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం దీనికి నైతిక బాధ్యత వహించాలి. ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేస్తున్నామని చెప్పినా వాటిని అమలుపరిచే విధానంలో మన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక దశా దిశా లేకుండా ఉన్నాయి అనేదానికి ఈ ఘటనను మన%శీ% ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవాలని,భవ్య శ్రీ వైష్ణవి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని, ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, దర్యాప్తును వేగవంతం చేస్తూ సమగ్ర విచారణ చేయాలని,రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుతున్న ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని అమె అన్నారు.



## మున్సిపాలిటీ కమిషనర్ కు కార్మికుల సమ్మె నోటీసు అందించిన జిట్ట నగేష్

చిట్యాల వార్తా మిర్రర్:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంట్రాక్టు లేబర్ విధానమును అన్ని రంగాల్లో పెంచి, కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల లో మంగళవారం నాడు స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డిని కలిసి ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు )సభ్యులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని, అందులో భాగంగానే రోజుకు ఎనిమిది గంటల పని విధానం కాకుండా తిరిగి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు .నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని, కొత్త ఉద్యోగాలకు అవకాశం లేదని విమర్శించారు.రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు )అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఆర్ నరసింహ, యూనియన్ నాయకులు జడల నరసింహ, పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, మేడి శోభ ,ఉప్పలపల్లి ఇందిరమ్మ, పోకల ముత్తయ్య ,మేడి శేఖర్, జిట్ట మనెమ్మ, మీసాల కిషన్, ధనలక్ష్మి ,అండాలు, పద్మ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6

ఉత్తమ సేవలు అందించినందుకు గాను రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.అజయ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.జెడ్ సి కాటిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ రాయికల్ మండలంలోని మాదక ద్రవ్యాలు నిర్మూలన కోసం కృషిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నందున ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, కడకుంట్ల నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వనదేవతల ను మొక్కుకుంటే కోరుకున్న వారికి కొంగు బంగారం

### ప్రభుత్వం మేడారంలో మౌలిక ని వసతులు కల్పించాల అని భక్తుల కోరిక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆసియాలో ఖండంలో అతిపెద్ద గిరిజన జాతర ,సమ్మక్క సారలమ్మ వనదేవతల ను మొక్కుకుంటే కోరిన కోరికలు కొంగుబంగారం అవుతాయని భక్తుల నమ్మకం అని ప్రజలు వార్తా మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో భక్తులు తెలిపారు కానీ ఆసియా ఖండంలో ఇంత బ్రహ్మాండంగా జరిగే గిరిజన జాతరలో విషయానికి వస్తే, మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ప్రజలు తెలుపుతున్నారు వార్త మిర్రర్ ప్రతినిధితో జంపన్న వాగులో స్నానాల విషయంలో మహిళలకు సదుపాయాలు లేవని భక్తులు మొరపెట్టుకుంటున్నారు, మేడారం జాతరలో తిని తాగే వారికే ప్రత్యేక వసతులు ఉన్నాయని మహిళలకు ఎలాంటి వస్తువులు లేకపోవడం మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, వనదేవతలు మహిళల ఆత్మగౌరవ వీరనారీల చరిత్ర కలిగిన క్షేత్రంలో మహిళలకు స్థానం లేకపోవడం ప్రతినిధితో ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా, మహిళలకు, చిన్నారులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని. వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో ప్రజలు కోరుకుంటున్నారు



## ప్రాథమిక పాఠశాల ఆలూరు విద్యార్థుల విహారయాత్ర

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విహారయాత్రకు వెళ్లారు. ముఖ్య అతిథిగా రాయికల్ తసిల్దార్ ఖయ్యూమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తసిల్దార్ ఖయ్యూమ్ మాట్లాడుతూ విహార యాత్ర వల్ల అనేక లాభాలు ఉన్నాయని అన్నారుశారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ప్రేరణను పెంచుతుంది.ఆనందాన్ని పెంచుతుంది.శ్రేయస్సును మెరుగుపరుస్తుంది.ఎలవులు చదువు ఒత్తిడి కారణంగా ఏర్పడే భారాన్ని తగ్గిస్తాయి. పిల్లల్లో చురుకుదనాన్ని నింపుతా యన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పి లు వెంకటేశ్వర రావు,రవీందర్, ఉపాద్యాయులు సాయికృష్ణ, కిషోర్, కవిత, శృతి,స్రవంతి, నాగరాజు, గోదావరి, ఎస్ఎంసి చైర్మన్ శేకర్, మెక్కోండ రాంరెడ్డి,రాజశేఖర్.నల్లాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ రిపేరింగ్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6

రాయికల్ పట్టణంలోని చిన్నజీయర్ స్వామి ట్రస్టు భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ నెల 15వ తేదీ నుండి సెల్ ఫోన్ రిపేరింగ్ కోర్సు లో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు.రాయికల్ పరిసర మండలాల్లోని 18 నుండి 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగి 10వ తరగతి పూర్తి చేసిన ఆసక్తి గల నిరుద్యోగ యువకులు తమ దరఖాస్తులను ఈ నెల 10వ తేదీలోపు సమర్పించవచ్చున్నారు. పేరు నమోదు రిజిస్ట్రేషన్ వివరాలకు 9963347142 చరవాణి నంబర్ యందు సంప్రదించవచ్చున్నారు.



## తార్నాక చౌరస్తాలో బాల్కా సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 6 ....సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసిస్తూ సికింద్రాబాద్ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం తార్నాక చౌరస్తాలో బాల్కా సుమన్ దిష్టిబొబ్బను చెప్పులతో కొడుతూ ఊరేగించారు. చెన్నూరు ప్రజలు ఓడించి ఇంటికి పంపించినా ఆయనకు బుద్దిరాలేదని సికింద్రాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. బాల్కా సుమన్ తన ఓటమిని జీర్ణించుకోలేక అధికారం పోయిందనే ఆర్కాసుతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. చెన్నూరు ప్రజలు ధారుణంగా ఓడించినా ఆయన బుద్ధిరాలేదని ఆరోపించారు. ఇంకా బీఆర్ఎస్ అధికారంలోనే ఉన్నట్లు ఆయన భ్రమలో ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పై రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వారికి తగిన బుద్ధి చెబుతామని నాయకులు హెచ్చరించారు. ఆనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్ నాథ్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్, దాత్రిక నూతన క్రాంతి, గణేష్. ప్రవీన్, వేముల శ్రీనివాస్, లింగయ్య, మెట్టుగూడ, సితాఫల్ మండి డివిజన్ రవికుమార్, అభిషేక్, లింగయ్య, రవి, మాజీ కార్పోరేటర్ ఎమ్మార్ శ్రీనివాస్ పాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6

రాయికల్ మండల ఇటిక్యాల లో ఒడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాల యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ద్వారా సీడీపీ ఫండు నిధులు 3 లక్షల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి కేటాయించారు.ఇట్టి నిర్మాణానికి గ్రామ నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ ఆదిరెడ్డి, పాక్స్ ఛైర్మెన్ మహిపతి రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్,కంటే విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మాజి సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నరాయణగౌడ్, గంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో విజ్ఞాన యానం

నల్గొండ వార్త మిర్రర్:విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో విజ్ఞాన యానం అనే పేరుతో నల్గొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు చర్ల పలి ల టీ ఎస్ డబల్యో ఆర్ డి సి(డబల్యో)నల్గొండ లో కార్యక్రమాన్ని నిర్వహించారు . విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టీ .రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో సైన్స్ ఎంత అభివృద్ధి చెందుతుందో అంతే స్థాయిలో ప్రజలలో మూఢనమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. ఈ మూఢనమ్మకాలు కేవలం మనలాంటి మధ్యతరగతి కుటుంబాలలో మాత్రమే ఉండటం ఆలోచించాల్సిన అంశం ఈ దయ్యాలు భూతాలు కూడా పేదలకే పడతాయి తప్ప డబ్బున్న వారికి పట్టవు. మూఢనమ్మకాల ప్రభావం మహిళలపై అధికంగా ఉంది వాటిని నిర్మూలించడమే విజ్ఞాన దర్శని ప్రధాన లక్ష్యం ఆ దిశగానే నేడు విజ్ఞాన దర్శని అడుగులు వేస్తుంది. .ఫిబ్రవరి సైన్స్ రంగానికి చాలా ప్రాముఖ్యత కలిగిన నెల .ఈ నెలలోనే జాతియ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28న ఉంది. సృష్టి సిద్దాంతం రాజ్యమేలుతున్న కాలంలో జీవపరిణామాన్ని ప్రతిపాదించిన డార్విన్ జన్మించిన నెల, భూకేంద్ర సిద్దంతాం అందరూ నమ్ముతున్న కాలంలో సూర్య కేంద్ర సిద్దాంతాన్ని చెప్పిన కోపర్నికస్ జన్మించిన నెల, ఆ సిద్దాంతాన్ని ప్రచారం చేసి, ప్రయోగాత్మకంగా అనేక ప్రతిపాదనల నిగ్గు తేల్చిన గెలీలియో గెలిలి జన్మినించిన నెల, లక్షల సంవత్సరాలు చీకట్లో మగ్గిన మానవాళికి బల్బ్ కనిపెట్టి వెలుగులు అందించిన ఎడిసన్ జన్మించిన నెల, రసాయనిక విజ్ఞానికి మూలమైన పిరియాడిక్ టేబుల్ రూపకర్త డిమిట్రివ్ మెండలీవ్ జన్మించిన నెల, దేశంలో సైన్స్ అభివృద్ధికి కృషి చెసిన శాంతిస్వరూప్ భట్నాగర్ జన్మించిన నెల, అన్నింటికి మించి సత్యాన్వేషణ కోసం మతోన్మాదుల చేతుల్లో ఆహూతైన బ్రూనో అమరత్వం చెందిన నెల, భారత దేశానికి భారతీయుడిగా ఎకైక నోబెల్ బహుమతి తెచ్చిపెట్టిన రామన్ ఎఫెక్ట్ ను సి.వి.రామన్ ప్రకటించిన నెల, అందుకే విజ్ఞానదర్శిని ఈ నెల ను సైన్స్ మాసొత్సవంగా సెలబ్రేట్ చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నది.దేశంలో సైన్స్ ను, సైంటిఫిక్ టెంపర్ ను దెబ్బతీస్తున్న పాలకులు రాజ్యమేలుతున్న తరుణంలో వైజ్ఞానిక ధృక్పథాన్ని ప్రచారం చేయడమే ఈ “సైన్సెవోయాగ్” “విజ్ఞానయానం” లక్ష్యం. అని అన్నారు.ప్రపంచంలో అత్యంత జనాభా కలిగిన దేశాల జభితలలో మన దేశం 2 వ చోటు దకించుకోబోతుంది అయితే ఇంత జనాభా ఉన్న మన దేశానికి సైన్స్ రంగంలో భారత దేశానికి తెచ్చిన నోబెల్ ప్రైజ్ ఒక్కటి మాత్రమే ఉండటం చాలా బాధాకరం అని అందులోకుడ స్వాతంత్ర్యం తరువాత కుడా రాకపోవడం గమనార్హం అన్నారు. ప్రపంచం మొత్తం అభివృద్ధి వైపు ప్రయనిస్తుంటే మనం మాత్రం మూడనమ్మకల వైపు వెళ్తున్నాంఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గన్ శ్యామ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమజ, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ సైన్స్ టీచర్స్ మిర్యాల దామోదర్, సి హెచ్ ప్రకాష్, ఆంజనేయులు విజ్ఞాన దర్శిని బృందం శోభారాణి ,మొహమ్మద్ అలీ ,మహేష్ ,యువరాణి పాల్గొన్నారు

## బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన సామ్రాట్ కిరణ్ కి హార్దిక శుభాకాంక్షలు బివిఎఫ్ గట్టుపల్ మండల కన్వీనర్ ప్రదీప్ కుమార్



గట్టుప్పల్, వార్త మిర్రర్ :నల్లగొండ జిల్లా బహుజన వాలంటీర్ ఫోర్స్ జిల్లా కన్వీనర్ గా సుదీర్ఘకాలంగా పని చేసి నేడు బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన సామ్రాట్ కిరణ్ కి గట్టుప్పల్ మండల బివిఎఫ్ కన్వీనర్ ప్రదీప్ ప్రకటన ద్వారా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని బహుజన రాజ్యమే లక్ష్యంగా పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ వ్యక్తుల మధ్య ప్రేమ సోదరాభావం పెంపొందించుకుంటూ ముందుకు సాగుతున్న సామ్రాట్ కిరణ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.బహుజనులకు అండదండలు కేవలం బీఎస్పీ పార్టీ తోనే సాధ్యం కాబట్టి వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో వార్డ్ మెంబర్స్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి లను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని నియోజవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

## కూరెళ్ళ గ్రామ పంచాయతీలో కోనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలులి

### “ఫిబ్రవరి 01న మొదలైన క్రికెట్ మ్యాచ్లు మొదటి లీగ్ మ్యాచ్లు మంగళవారం నాటికి పూర్తైనవి “

### “నేటినుంచి(బుధవారం నుంచి) రెండవ లీగ్ మ్యాచ్లు ప్రారంభం”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంకూరెళ్ళ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 1 ఫిబ్రవరి 2024 నుండి ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జిల్లాలో వివిధ గ్రామాల నుండి 40 జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నాయి. మంగళవారం వరకు మొదటి లీగ్ మ్యాచ్లు ముగిసి రేపటినుండి రెండవ లీగ్ మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి.ఉత్సాహంగా పాల్గొంటున్న క్రీడాకారులు.



## ఆత్మకూరు(ఎం)లో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో కోనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలు " మొదటి లీగ్ మ్యాచ్లు పూర్తై రెండవ లీగ్ మ్యాచ్లు ప్రారంభమైంది"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామ పరిధిలోని మీషన్ భగీరథ ట్యాంక్ సమీపంలో జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జిల్లాలో వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నాయి. మంగళవారం వరకు మొదటి లీగ్ మ్యాచ్లు ముగిసి రెండవ లీగ్ మ్యాచ్లు ప్రారంభమై తిమ్మాపురం తుర్కపల్లి గ్రామాలకు చెందిన క్రికెట్ జట్లు తలపడ్డాయి. ఈ క్రికెట్ క్రీడా పోటీలలో వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తెలిపారు .



## శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ఫిర్యాదు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 06: ( వార్త మిర్రర్): సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని శంకర్‌పల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సీఎంపై చెప్పు చూపించి మాట్లాడడంతోనే బాల్క సుమన్ సంస్కారమేంటో అర్థమైందని ఫైర్ అయ్యారు. క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. నాయకులు ఎజాస్, తౌఫిక్, కృష్ణారెడ్డి, సుధాకర్ కుమార్, శశికాంత్, మహబూబ్ హుస్సేన్, సర్తాజ్, మల్లికార్జున్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారుతున్న ఆడబిడ్డలపై ఆగని ఆగాయిత్యాలు ఏబీవీపీ శంకర్ పల్లి నగర కార్యదర్శి నితిన్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 06: (వార్త మిర్రర్): ప్రభుత్వాలు మారుతున్న ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఆగడం లేవని ఏబీవీపీ శంకర్‌పల్లి నగర కార్యదర్శి నితిన్ అన్నారు. మంగళవారం ఏబీవీపీ నగర కార్యదర్శి నితిన్ కుమార్, ఉపాధ్యక్షుడు శివ యాదవ్ ఆధ్వర్యంలో హాస్టల్ వార్డెన్ దిష్టి బొమ్మను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం భువనగిరిలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం సిగ్గుచేటని, పేద కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థులు నాణ్యమైన విద్య భోజనం రక్షణ దొరుకుతుందని, కోటి ఆశలతో హాస్టల్లో అడుగుపెడితే వాళ్ల శవాలు బయటికి రావడం చాలా దురదృష్టకరమని అన్నారు. సమాజం పైన అవగాహన లేని పదోవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. విద్యార్థుల వసతి గృహంలోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారు. ఆటో డ్రైవర్లను వార్డెన్ వసతి గృహాల్లో ఎలా అనుమతిస్తారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. వసతి గృహాల్లో ఆ భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల అమరుల ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది కానీ ఈరోజు ఏ ప్రభుత్వం ఏర్పడిన కూడా అదే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందంటే ఎంతవరకు న్యాయమని, విద్యావ్యవస్థనే గాలికి వదిలేయడం కాకుండా విద్యార్థుల పైన అత్యాచారాలు జరుగుతున్న కూడా పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. రోడ్ మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన లేదు. ఈ ఘటనను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల వసతి గృహాల్లో కఠినమైన భద్రత కల్పించాలని ఏబీవీపీ సభ్యులు కోరారు.



## కొత్తపల్లి శ్రీ మాణికేశ్వరి మాత 19వ వార్షికోత్సవ గోడ పత్రికను విడుదల చేసిన ఆలయ కమిటీ

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 06: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో గల శ్రీ మాణికేశ్వరి మాత పాదుక ప్రతిష్ట 19వ వార్షికోత్సవం ఈనెల 16వ తేదీన జరగనుంది. మంగళవారం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు రథసప్తమి సందర్భంగా గోడ పత్రికను విడుదల చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 14వ తేదీ ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, 15వ తేదీ గణపతి హెూమం, 16వ తేదీ అన్నదాన కార్యక్రమం, 17వ తేదీ గాయత్రి యజ్ఞం, అమ్మవారి పాదపూజలో పాల్గొనే భక్తులు రూ. 1100 చెల్లించాలన్నారు. కార్యదర్శి డా. హరి శంకర్, ఆంజనేయులు, బారలింగం, విశ్వంచారి, మాణిక్యం చారి, లింగారెడ్డి, నరసింహులు, హనుమంత్ రెడ్డి, పెంటయ్య, ప్రభు, వెంకటేష్, భూషణం, ఆనందం, నరసింహులు గౌడ్, రామచంద్రయ్య, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పై అహంకార వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పాలి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( వార్త మిర్రర్) మిర్యాలగూడలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో మాజీ మంత్రులు గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి ,వేముల ప్రశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీవ్ర పదజాలంతో దూషించిన మాజీ మంత్రులు వెంటనే ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో పార్టీ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన అహంకారపూరితంగా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం చాలా సిగ్గుచేటన్నారు. రెండు నెలల కాలంలోనే ఆరు గ్యారెంటీ లపై క్యాబినెట్లో చర్చించి ఇప్పటికే రెండు అమలుచేసి మరో రెండింటికి క్యాబినెట్లో ఆమోదించి చిత్తశుద్ధితోటి పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిఆర్ఎస్ నాయకులు విమర్శించడం వారి అవివేకం. గతంలో టిఆర్ఎస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి, నెరవేర్చకపోతే ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని, చీదరించుకున్న 10 సంవత్సరాల అధికార దర్పాన్ని తమ అహంకార మాటలతో మాట్లాడి ప్రజలలో ఇంకా చులకన అవటం తప్ప వీరి లేదని అన్నారు. బి ఆర్ ఎస్ వారి హయాంలో ఇచ్చిన హామీలైన డబల్ బెడ్ రూమ్ మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి ,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని 2018 ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా మాయమాటలు చెప్పి, మాట తప్పిన పార్టీ బిఆర్ఎస్ కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పిన వారి వక్రబుద్ధి ఇంకా మారలేదని అన్నారు. అలాంటివాళ్లు ఈరోజు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం చాలా సిగ్గుచేటన్నా ముఖ్యమంత్రిని బాల్క సుమన్ చెప్పుతో కొడతాననడం సిగ్గుచేటు ఇలాగే ప్రవర్తిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమి కొడతారని హెచ్చరించారు. బాల్క సుమన్ టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ కు చెంచాగిరి చేసిన దళితులకు అనేక హామీలు



ఇచ్చి దళిత ముఖ్యమంత్రి అని చెప్పి, మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి, కేసీఆర్ మోసం చేస్తే ఎక్కడ పడుకున్నావని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల వీళ్ళని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో తిరగనియకుండా తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిలి వెంకన్న, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకులూరి బసవయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్క రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్%శ్రీ% అధ్యక్షులు కుక్కల సురేష్, నీర్కంటి నారాయణ, మండల నాయకులు విష్ణు పాల్గొన్నారు.



## గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా, పరిసరాల పరిశుభ్రతకు పటిష్టమైన చర్యలు చేపడతానని స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ మండలం ఆలగడప, సుబ్బారెడ్డి గూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగాసంపత్ కుమార్ ను గ్రామ పెద్దలు గజ్జల కోటిరెడ్డి, మంద సైదులు, గ్రామముఖ్య కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్ల నిర్వహణ పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు, కుక్కల కోతుల బెడద నివారించేందుకు చర్యలుతీసుకుంటానన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంగాల వెంకటరెడ్డి, వెంకన్న, శీను, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్ధన్రెడ్డి, బొల్లం లింగయ్య , మంద దానయ్య, మారయ్య పాల్గొన్నారు.



## అవంతిపురం స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన మౌనికకు సన్మానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( వార్త మిర్రర్ మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ అండ్ డబ్ల్యూఎస్ ఏఇఇ మౌనికరెడ్డిని గ్రామపంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రిరెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పుతల్ల మహేష్ ఆధ్వర్యంలో గ్రామ ముఖ్య కార్యకర్తలు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా మౌనికరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వంద శాతం పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నీటిఎద్దడి లేకుండా చూడటంతో పాటు, వీధిదీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఫాగింగ్ చేస్తామన్నారు. అలాగే గ్రామంలో కుక్కలు, కోతుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర జ్యోతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పద్మ, అరుణ, పద్మ, లక్ష్మి, సైదమ్మ, ఝాన్సీ, సైదులు,ధర్మారావు, మోహన్, అంగన్వాడీ టీచర్లు అంజలి, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా చింతపల్లి సతీష్ గౌడ్

దేవరకొండ ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ :బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షునిగా దేవరకొండ మండల కొమ్మేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి సతీష్ గౌడ్ నియమితులయ్యారు.మంగళవారం నాడు హైదరాబాదులో బిసి పొలిటికల్ జేఏసీ సమావేశంలో జరిగిన కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ చే నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన రాచాల యుగంధర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ... 33 జిల్లాలో అన్ని వర్గాలను కలుపుకుని, బీసీ పొలిటికల్ జెఎసిని బలోపేతం చేసి, రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు కలగోని రమేష్, కుంభం మధు, మట్టపల్లి అనిల్, కొప్పుల్ శివ, పచ్చిపాల మహేష్ యాదవ్, రవి, సాయి,పాల్గొన్నారు



## మిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, ఎస్.ఎస్.సి 95 -96 పూర్వ విద్యార్థులు, స్నేహ యూత్ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఉప్పల (సాయం) లింగస్వామి జన్మదిన సందర్భంగా, చిన్ననాటి స్నేహితులు, స్నేహ యూత్ సభ్యులు, ఎస్.ఎస్ సి.95 -96 బ్యాచ్, పూర్వ విద్యార్థులు ఉప్పల లింగస్వామికిని కలిసి, గజమాలతో సత్కరించి ,కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ ఆర్థికంగా బలవంతుడు కాకపోయినా.గ్రామంలోని ప్రతి పేద ప్రజలకు ఆర్థిక సహాయము అందజేస్తూ .గ్రామ యువతను క్రీడల వైపు మళ్లిస్తూ.క్రీడలు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, గ్రామాన్ని అంటిపెట్టుకొని.తిరుగుతున్న మా మిత్రుడు ఉప్పల లింగస్వామి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మిత్రబృందం , ఈ కార్యక్రమంలో,పూర్వ విద్యార్థులు 95-96 సంస్థాన్ స్నేహ యూత్ సభ్యులు,, డాక్టర్ మారగొని వెంకటేశం, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, పెద్దగోని వెంకటేష్ ,పాక సతీష్ , పట్నం వెంకటేష్ ,గోల్కొండ వెంకటేష్ ,కోడూరు భాస్కర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, స్నేహితులు పాల్గొనడం జరిగింది చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు, సాయం ,లింగస్వామి గా పేరు సంపాదించుకోవడం ,గొప్ప విషయమని ,స్నేహితులు తెలిపారు లింగస్వామి మొదటి నుంచి సేవలో తనకు ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు మన గ్రామ అభివృద్ధికై బలమైన కోరిక తో నువ్వు సేవ చేయాలనుకున్న గ్రామ అభివృద్ధికి మేమంతా నీ తోనే ఉంటామని తన స్నేహితుని తెలిపారు



## బిఆర్ఎస్ ప్రభుత్వమే కృష్ణ నీటిపారుదల ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగించారు

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్

మిర్యాలగూడ ఫిబ్రవరి 6 (వార్త మిర్రర్) బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే కృష్ణా, గోదావరి నదీపై 15 నీటి పారుదల ప్రాజెక్టులను కృష్ణా నదీ జలాల నిర్వహణ బోర్డు (కేఆర్ఎంబి)కు అప్పగించారని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ ఆరోపించారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎన్ఎస్పి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఓటమి తర్వాత తప్పులు తెలుసుకోకుండా కృష్ణ నదీ జలాలపై ద్వంద విధానం అవలంబిస్తూ, ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కృష్ణానదీ జలాల విషయంలో తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రకు 512 టీఎంసీలు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారని, ప్రజలను మోసం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ అంతా చేసి అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా కాని కాంగ్రెస్ ప్రభుత్వంపై కృష్ణ, గోదావరి జలాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం తగదన్నారు. బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు కృష్ణనది జలాల విషయంలో అన్యాయం జరిగిందని ఆరోపించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం తోనే రైతాంగానికి, %శ్రీ%ప్రజలకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. నదీజలాల పంపిణీ విషయంలో కేసిఆర్ జగన్ తో లాలూచి పడ్డారని, ఓటమి అనంతరం జరిగిన తప్పులను సరి చేసుకోకుండా మతిస్థిమితం కోల్పోయి ఎదురు దాడికి దిగారని ఆరోపించారు. ప్రస్తుతం అబద్ధాలతో ప్రజలను బిఆర్ఎస్ మోసం చేస్తుందన్నారు. ఉత్తర తెలంగాణలో కాళేశ్వరం నిర్మించి, పాలమూరు ప్రాజెక్ట్ ను విస్మరించారని నల్లగొండ జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించ్చారు, జిల్లా ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. తప్పుడు నిర్ణయాలు, అడ్డగోలు హామీలిచ్చి ఓటమి పాలయ్యారని విమర్శించారు. మాయ మాటలకు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వాస్తవ విషయాలు ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. సమావేశంలో టీటిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు కాసుల జడ రాములు యాదవ్, ఎస్టీసెల్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సైదానాయక్, జానీ మియా, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి అంజిబాబు, నాయకులు ఎస్కె రసూల్, సైదులు గౌడ్, బొంగరాల మట్టయ్య పాల్గొన్నారు.

## మహిళా అధికారులను వేధించిన అధికారి సస్పెండ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పంచాయతీ అధికారి పి.జనార్దన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే నేడు ఉత్తర్వులు జారీ చేసారు.గుండాల మండలంలోని మహిళా గ్రామ పంచాయతీ సెక్రెటరీలను వేధిస్తున్నారన్న అభియోగాలపై భువనగిరి డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ నివేదిక ప్రకారం విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సస్పెన్షన్ కాలంలో మండల హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్ళకూడదని ఉత్తర్వులలో ఆదేశించారు.

## పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి రాలేదా...ఇప్పుడు పూలే విగ్రహం పెట్టాలని ప్రకటనలు చేయడం సిగ్గుచేటు

### ఎమ్మెల్సీ కవితపై న్యాయవాది

### టి.పి.సి.సి లీగల్ సెల్ మేంబర్ రాపర్తి వెంకటేష్ గౌడ్ ఫైర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిపదేండ్లు అధికారంలో ఉండి అసెంబ్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే గుర్తుకురాని ఎమ్మెల్సీ కవితక్కకు ఇప్పుడు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పై జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రకటనలు చేయడం సిగ్గుచేటని అన్నారు హైకోర్టు న్యాయవాది టిపిసిసి లీగల్ సెల్ మేంబర్ రాపర్తి వెంకటేష్ గౌడ్ బిఆర్ఎస్ సర్కార్ పదేండ్లు అధికారంలో ఉండి పీసీ బీసీ సామాజిక వర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని ఎమ్మెల్సీ కవితకు ఇప్పుడు గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు రాపర్తి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతోపాటు బీసీ సామాజిక వర్గానికి బీసీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ పాలనను చూసి ఓరవలేని ఎమ్మెల్సీ కవిత ఏదో ఒక ఆరోపణతో ప్రకటనలు చేస్తున్నారని అన్నారు జాగృతి లీగల్ సెల్ న్యాయవాదులకు సరియైన ప్రాధాన్యత ఇవ్వలేదని పోస్టల్ కూడా ఇవ్వలేదని అన్నారు మిమ్మల్ని మీ బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు హైకోర్టు న్యాయవాది టి.పి.సి.సి లీగల్ సెల్ మేంబర్ రాపర్తి వెంకటేష్ గౌడ్

## ఈ నెల 13,14,15న అవంతిపురం భూదేవి- శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో నిలవైన శ్రీ వెంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 13, 14, 15న నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు డాక్టర్ పి శరత్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అవంతిపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీ కళ్యాణ వెంక టేశ్వరుడికి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. అదేవిధంగా 13 ఉదయం నుండి ప్రభాత సేవ, గోసేవ, బిందె తీర్థం, పంచామృత అభిషేకం, ప్రభోది నివేదన,మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాల వినియోగం, భక్తుల నుండి తలంబ్రాల స్వీకరణ జరుగుతాయని అదేవిధంగా 14 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు విశ్వక్సేన పూజ, అభిషేకములు,నిత్య హోమం,ఆలయ బలిహరణ, స్వామి వారి ఎదుర్కోళ్ళు, అనంతరం స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాల నిర్వహణ, శ్రీ పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా విశేష పూజలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాస, అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లు చేశామన్నారు. 15న విశిష్ట పూజలతో తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. సమావేశంలో ఆలయ ఈవో కే.రామచంద్ర ప్రసాద్ లున్నారు.




## తమ్ముడు బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకో.. బాల లక్ష్మి

### సీఎం రేవంత్ రెడ్డి పై దుర్భాషలాడిన

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ఓయూ పోలీస్ స్టేషన్లో

### పిర్యాదు చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 6... కెసీఆర్ అహంకారం, కేటీఆర్ దురహంకారం.. సుమన్ లాంటి వారి దిగజారుడు తనాన్నిచూడలేక తెలంగాణా ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పినా వీళ్లు అహంకారం తో విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఓయు జెఏసి నాయకులు బాలలక్ష్మీ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఆమె ఓయూ పీఎస్ లో ఇన్స్పెక్టర్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు తెలంగాణా సమాజం తలదించుకునేలా నీచమైన పదజాలంతో మాట్లాడారని కేటిఆర్, బాల్క సుమన్ అదే పద్దతి కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. ఓయూ విద్యార్థి అని చెప్పుకొని ఒక్కసారి పార్లమెంట్ కు ఒకసారి అసెంబ్లీకి వెళ్లిన బాల్క సుమన్ భాష, ప్రవర్తనను చూసి విద్యార్థి సమాజం తల దించుకునేలా ఉందన్నారు.రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దుర్భాష లాడిన సుమన్ పైన చర్య తీసుకోవాలని ఓయూ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేసామని ఆమె చెప్పారు.



## రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించండి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన కాలనీవాసులుకోరుట్ల పట్టణ 29వ వార్డు ఎల్ఐసి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మిషన్ భగీరథ పైప్లైన్ కోసం తవ్విన తవ్వకాల్లో రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయి టూ వీలర్ కూడా ఆ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి ఉంది దీనివలన ఎల్ఐసి కాలనీవాసులు అలాగే అదే ప్రాంతంలో పలు ఆసుపత్రులకు వచ్చిపోయే రోగులకు చాలా ఇబ్బందికరంగా మారింది కావున వెంటనే ఇట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టి కాలనీవాసుల ఆసుపత్రులకు వచ్చి పోయే రోగుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు బీసీ సంక్షేమ శాఖ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాచకొండ చందు లక్ష్మణ్ సత్యం సాయి క్యాతం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## చందంపేట కేబీవీపీ విద్యాలయంలో 85 లక్షల రూపాయలతో అదనపు గదులకు శంకుస్థాపన

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

చందంపేట ఫిబ్రవరి 6 వార్త మిర్రర్ :విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వారి ఉన్నత చదువుల కోసం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను అందించబోతున్నామని విద్యార్థులకు మరింత సౌకర్యవంతంగా వసతి గృహాలు పాఠశాల భవనాలు నిర్మిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చందంపేట మండల కేంద్రంలో మంగళవారం నాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు గదులు, సైన్స్ ప్రయోగశాల మరమ్మత్తుల కోసం 85 లక్షల రూపాయలతో నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ చందంపేట మండల కేంద్రంలో స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో అదనపు తరగతి గదుల కోసం శంకుస్థాపన చేయడం విద్యార్థుల అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ తీసుకోనుంది అని ఆయన అన్నారు. విద్యార్థులకు మరింత సాంకేతిక నైపుణ్యం గల ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను విద్యా భవనాలను రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందని ఆయన అన్నారు. నిరుపేద విద్యార్థులకు చక్కటి ప్రశాంతి గృహాలు వారికి అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాల భవనాలను నిర్మిస్తామని వారన్నారు. విద్యార్థులు విద్యపై పూర్తి దృష్టి సారించాలని వారి అనుకున్న లక్ష్యాలను ఏర్పాటు చేసే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను తల్లిదండ్రుల లక్ష్యాలను సాధించే దిశగా వారు ప్రయత్నించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చందంపేట ఎంపీపీ నున్సావత్ పార్వతి చందు నాయక్, చిత్రియాల పీఏసీఎస్ ఛైర్మన్ జాల నరసింహారెడ్డి,పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ఎంపీటీసీ నోముల మల్లయ్య యాదవ్, చందంపేట కో ఆప్షన్ సభ్యులు ఎండీ సాదిక్,దేవరకొండ మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ ముక్కామల వెంకటయ్య, డి ఈ ఓ శైలజ,ఎంఈఓ సామ్యా నాయక్, కస్తూర్బా గాంధీ హెచ్ ఓ కవిత, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతావత్ రమేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ, బాబురావు నాయక్ వెంకటయ్య శ్రీధర్ మాజీ ఎంపిటిసి మహా లక్ష్మయ్య, అంజయ్య, భరత్ నాయక్, విజయ్ పాల్గొన్నారు...

## నాపై ప్రేమ అభిమానాలతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి

### “వార్త మిర్రర్ పత్రిక” ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు

### తెలిపిన ఉప్పల “సాయం” లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపూర్ గ్రామ ప్రజలకు ,నా మిత్రులకు, నా శ్రేయోభిలాషులకు ,నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, నన్ను అభిమానించే ,అన్న ,తమ్ముళ్లకు, అక్క ,చెల్లెళ్లకు, నా అభిమానులకు, గ్రామ పెద్దలకు, నా జన్మదిన సందర్భంగా .నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి నా ప్రత్యేక తెలుపుతున్నాను. మీ అభిమాన ఆధార అభిమానాలతో .మీకు మన గ్రామానికి .సేవ చేయడానికి మీ లింగస్వామి ఎప్పుడు ముందుంటారని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ మీ సేవకుడు ఉప్పల “సాయం “లింగస్వామి

## సీఎం రేవంత్ పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన క్రిస్టియన్ మైనార్టీ నేత యహెజెక్కల్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 6... చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు టీపీసిసి కార్యదర్శి యెహేజ్కెల్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓయూ ఉద్యమనాయకునిగా చెప్పుకునే బాల్క సుమన్ కేసీఆర్ కుటుంబానికి పెద్ద బానిసభా ఉన్నారని పేర్కొన్నారు. కేసిఆర్ నుంచి మెప్పు పొందడానికి ఈలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కేసిఆర్ ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి మా నాయకుడు రేవంత్ పై అనుచితంగా మాట్లాడుతున్న సుమన్ ఖబర్దార్ అన్నారు. ఇంకో సారి కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి మీద ఏలాంటి నిరాధారమైన ఆరోపణ చేసినా యావద్ క్రైస్తవ సమాజం క్షమించదన్నారు. అవసరమైతే సుమన్ ను క్రైస్తవులంతా బహిష్కరించాల్సి వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడే కనీస అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. కనీసం ఆయన కాలి గోటిని కూడా తాకలేరన్నారు. ప్రజలు ఓడగొట్టినా సుమన్ కు బుద్ధిరావడం లేదన్నారు.




## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న అశ్వినికి ఆర్థిక సాయం అందజేసిన హెల్పింగ్ హాండ్స్

డిండి ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ :డిండి మండలం రామంతపురం గ్రామానికి చెందిన అశ్విని హైదరాబాదులో శ్రీ దత్త కాలేజీలో బీటెక్ చదువుతుంది. కాలేజీలో పరీక్ష రాసి తమ స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో మాల్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురైంది. రోడ్డు ప్రమాదంలో అశ్విని తలకు బలమైన గాయాలు తగలడంతో ప్రస్తుతం హైదరాబాదులో ఒక ప్రైవేటు హాస్పిటల్లో ఐసీయూలో చికిత్స పొందుతుంది. హాస్పటల్లో ఇప్పటివరకు దాదాపుగా 10 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. విషయం తెలుసుకున్న హెల్పింగ్ ఫ్యాన్స్ అసోసియేషన్ వారు హైదరాబాదులోని హాస్పిటల్ కి వెళ్లి వారి వంతు సాయంగా 15000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ కూలి పనులు చేసుకునే తల్లిదండ్రులకు తమ బిడ్డ అపస్మారక స్థితిలో చూసి వారు తల్లడుగుతున్నారని తల్లిదండ్రులకు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారికి దాతలు ఎవరైనా ఉంటే సహకరించాలని వారు కోరారు. మీరు చేసే సాయం వారి కుటుంబానికి చాలా విలువైందని వారు తెలిపారు. సాయం చేయాలనుకున్నవారు ా91 9492601815 భాగ్యమ్మ కు గూగుల్ పే ఫోన్ పే చేయవలసిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు అన్వేష్ రెడ్డి,కేస నరేష్,ఏలే రిషి ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## అధికారం చేజారితేగాని బీసీలు గుర్తుకురారా

### దాసు సురేశ్ , అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి..అధికారం చేజారితే కానీ బీసీల సమస్యలు గుర్తుకురావా అని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఎమ్మెల్సీ కవితను ఎద్దేవా చేశారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బీసీలకు జరిగిన అవమానాలు అన్యాయం అంతా ఇంతా కాదన్నారు.. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్లో ఒక్క పూలే విగ్రహాన్నయినా అధికారికంగా శంకుస్థాపన చేయని కేసీఆర్ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో పూలే విగ్రహం గురించి రాజకీయ ఉద్యమం చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.. 34 శాతం ఉన్న బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 19 శాతానికి కుదించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని దాసు సురేశ్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు.. పదేళ్ల పాలనలో బీసీ కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు పాలకమండల్లను నియమించకుండా బీసీల నాయకత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అణిచివేసిందన్నారు. బిసి కులవృత్తిదారుల ఫెడరేషన్లకు నిధుల కేటాయింపు జరపకుండా, ఎన్నికలను నిర్వహించకుండా సహకారరంగ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసి నిధులను సర్వనాశనం చేసిన విషయాన్ని కవితక్క ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు..కేవలం ఒకసారి జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసి తాము మహిళా బిల్లు సాధించామంటే నమ్మడానికి తెలంగాణ మహిళలు అమాయకులు కాదన్నారు., మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా లేని అంశంపై కవిత ఎందుకు మాట్లాడటంలేదని దాసు సురేష్ ప్రశ్నించారు.. రాజకీయ కారణాలతోనే దశాబ్దాలుగా మహిళాబిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉన్న విషయాన్ని కవిత గుర్తెరగాలన్నారు. అట్టడుగు, అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి, రాజ్యాధికారం కోసం దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ , కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయులు స్వాతంత్రానికి పూర్వమే ఉద్యమించారనని గుర్తుచేశారు..వారి స్ఫూర్తితోనే తాము బీసీ దళిత మైనారిటీ వర్గాల హక్కుల కోసం భవిష్యత్తులో పోరాటాలను తీవ్రతరం చేస్తామని ఈ అంశంలో అగ్రవర్ణాల జోక్యం , నాయకత్వం తమకు అవసరం లేదన్నారు సామాజిక తెలంగాణ సాధన ఇక తెలంగాణలో మిగిలిన ఆఖరి పోరాటమనీ ఈ దిశగా అన్ని సామాజిక ప్రగతిశీల శక్తులు ఉద్యుక్తమవుతున్నాయన్నారు. బీసీల డిమాండ్లను, సామాజిక అంశాలను ఎజెండాగా మార్చుకొని రాజకీయ పార్టీలు ఉద్యమించడం తెలంగాణ రాజకీయాల్లో శుభపరిణామమని భవిష్యత్తులో సామాజిక తెలంగాణ స్వప్నం సాకారమవ్వడానికి ఇది ఉపకరిస్తుందని తెలిపారు..



## బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలి

### యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజరమేష్ యాదవ్

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకోని, ముఖ్యమంత్రి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రాజరమేష్ యాదవ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ లు డిమాండ్ చేశారు.మంగళవారం మాల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు యాదవ్.దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నేతలు మునుకుంట్ల శేఖర్ గౌడ్, రహిమ్. ఎరుకల అశోక్ గౌడ్, మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖలీల్ బేగ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెడకంటి శివ గౌడ్, ఇమ్రాన్, సాయి రాథోడ్, మహేష్. అజార్. తదితరులు పాల్గొన్నారు..





## ఆర్థిక సహాయం అందజేత

### భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేల్ల తేజ

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 6యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్,యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ హాజరైన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా తేజ మీకు ఏ సమస్యలున్నా పరిష్కరించే బాధ్యత నాది,క్రమశిక్షణతో కష్టపడి చదివే బాధ్యత మీది,పాఠశాల అభివృద్ధికి నా వంతు సాయంగా10,000/వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినారు.యువత క్రీడలలో అభివృద్ధి చెందాలి చల్లా తేజ అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కెమ్మోజు బాలచారి కుటుంబ సభ్యులను పరామర్శించి10,000/వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చల్లా తేజ ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు దశరథ మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ అజాద్ యువకులు తరితరులు పాల్గోన్నారు.



## ఓయూ కు కాంగ్రెస్ నాయకుల రాక

## బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేస్తున్న పోలీసులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 6...కాంగ్రెస్ నాయకులు ఉస్మానియా యూనివర్సిటీకి కి వస్తున్న సందర్భంగా ఉస్మానియా బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులను ఓయూ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గ్రూప్ వన్ 1 నోటిఫికేషన్ ఫిబ్రవరి ఒకటో తారీకు వేస్తా అన్నవ్ ఇంత వరకు నోటిఫికేషన్ వేయలేదని ఏ ముఖం పెట్టుకొని ఉస్మానియా కి వస్తున్నవ్, నిరుద్యోగులు పేరు మీద నువ్వు ఉద్యోగం తెచ్చుకున్నావని బీఆర్ఎస్వి నేతలు ఆరోపించారు. నిరుద్యోగుల మీద మళ్ళీ రాజకీయం చేయడానికి ఓయూ కు వచ్చే హక్కు లేదని, జీవో నంబర్ 46 ను తీసివేయిస్తానని హామీ ఇచ్చి ఇంకా తీసివేయించలేదని ఆరోపించారు. ఇప్పటివరకు దాని మీద ఎలాంటి చర్చ లేకుండా విద్యార్థులను మానసికంగా చంపుతున్నావాని ఆరోపించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు , ప్రభుత్వం వచ్చుడు తోనే జాబ్ క్యాలెండర్ అన్నారు ఇంత వరకు ఆ ఉసే లేదు, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు రక్షణ లేదు జీవో నెంబర్ 46 విద్యార్థుల తో చర్చ పెట్టే ధైర్యం దమ్ము ఉందా మీ కాంగ్రెస్ నాయకులకు అన్నారు.బీఆర్ఎస్వి విద్యార్థి నాయకులు కూడా విద్యార్థులే కథ వాళ్ళతో చర్చ పెట్టే దమ్ము ధైర్యం నికు లేదా అని బీఆర్ఎస్వీ నాయకులు పేర్కొన్నారు.ముందస్తుగా బీఆర్ఎస్వి నాయకులను అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అన్నారు.బీఆర్ఎస్వీ విద్యార్థులు అంటే ఎందుకు అంత భయం అన్నారు. మీ ప్రభుత్వం వచ్చి కేవలం 50 రోజులు మాత్రమే అవుతుందన్నారు.ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా కండిస్తు విద్యార్థులకు నిరుద్యోగుల విద్యార్థులకు నోటిఫికేషన్ వేసే వరకు బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.మీ అరెస్ట్ లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కాగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య శివ ,మిథున్ ,నాగేందర్ రావు ,అవినాష్ లు తదితరుల ను పోలీసులు అరెస్ట్ చేశారు.




## విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్

## స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

దేవరకొండ ఫిబ్రవరి 06 వార్త మిర్రర్:గత ప్రభుత్వం విడుదల విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యుఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సౌబాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు కోరుకొండ పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం విడుదల చేయాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వాలంటే స్కాలర్షిప్ రాకపోవడం వల్ల మీరు డబ్బులు కట్టి తీసుకోవాలని చెప్పేసి ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ విడుదల చేయాలని చెప్పేసి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు అడేపు వీరేందర్ రాజేశ్ నాయక్ రవి కుమార్ నాగు తదితరులు పాల్గొన్నారు.





## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి నా కర్తవ్యం: ఎమ్మెల్యే బండారి

### నిధుల కోసం సీఎం తో మాట్లాడుతా

### ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలకు

### ప్రాధాన్యత కుంటి సాకులతో ఇంటి యజమానులను ఇబ్బంది పెట్టొద్దు

అభివృద్ధికి అందరం కలిసి ముందుకు సాగుదాం కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి06:ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.మంగళవారం కాప్రా సర్కిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నిధుల కోసం అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు తీసుకువస్తానని భరోసా ఇచ్చారు.మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.స్థానిక సమస్యలపై కార్పొరేటర్లతో సహకరిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.చిన్నాచితక సాకులతో ఇంటి యజమానులను ఇబ్బంది పెట్టొద్దని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.సర్కిల్ లోని వివిధ శాఖ అధికారులతో పరిచయ కార్యక్రమం అనంతరం ఆయా శాఖల పనితీరుపై వాకబు చేశారు.ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి వాటిని కాపాడాలని, భవిష్యత్తులో అవసరాలకు పనికి వస్తాయన్నారు.అభివృద్ధికి అందరము కలిసి సమిష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలను అందిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి,ఏసీపి గిరిరాజ్ కార్పొరేటర్లు,బొంతు శ్రీదేవి యాదవ్,జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన్,మాజీ కార్పొరేటర్లు,పలు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఫిబ్రవరి06: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెన్నూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పై చెప్పు చూపెడుతూ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మేడిపల్లి మరియు భీమారం మండలాల్లో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి మాట్లాడుతూ బాల్క సుమన్ నోటి దురుసు తగ్గించుకోకపోతే నోరే లేకుండా చేస్తాం. బే షరతుగా క్షమాపణలు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశాడు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ నాయకులు చెన్నూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధికారం కోల్పోవడంతో పిచ్చికుక్క కరిచింది. ఇప్పుడు ఆ పిచ్చి ముదిరినట్లు ఉంది. వెంటనే వైద్యులకు చూపించకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరినీ హరిచే అవకాశాలు ఉన్నాయి. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్ పై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిశ్రీపతి దామోదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ మాధవ్ వినోద్ మరియు మండల కేంద్రంలోనికాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్య అన్నదాన కార్యక్రమానికి

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని ఆహ్వానించిన సతీష్ గౌడ్

ఎల్బీనగర్ ,6 ఫిబ్రవరిశ్రీ శివశక్తి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి తెలంగాణ శివ స్వాముల అధ్యక్షులు ముద్ద గౌని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి అన్నదాన సమితి అధ్యక్షులు కాటంరాజు గౌడ్ మరియు శివ స్వాములు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 06: మేడిపల్లి మండలంలోని విలయత బాద్ గ్రామానికి చెందిన పిట్ల ఇంద్రయ్య (68) గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడి జీవితం మీద విరక్తి చెంది మంగళవారం తెల్లవారి జామున తన ఇంటి ముందు ఉన్న వేప చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడు. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి ముగ్గురు కొడుకులు సంతానం కలదు.



## మిస్సింగ్ కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6రాయికల్ పట్టణానికి చెందిన దాసరి చిన్న నర్సయ్య(70) అను వ్యక్తి జ్ఞాపకశక్తి కోల్పోయి తేదీ 04-02-2024 రోజున ఉదయం ఇంటి నుండి వెళ్ళిపోయి, తిరిగి ఇంటికి రాలేదు అని అతని భార్య దాసరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. ఆచూకీ తెలిసిన వారు రాయికల్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు అని రాయికల్ ఎస్సై 8712656791 కాల్ ఛేయగలరని రాయికల్ పోలీసులు తెలిపారు.





## ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్ దిష్టిబొమ్మను

## దగ్ధం చేసిన మొటకొండూర్ కాంగ్రెసు పార్టీ మండల శాఖ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలంకెసిఆర్ బానిస కుక్క బలిసి కొట్టుకుంటున్న బల్క సుమన్ ఖబర్దార్ ఖబర్దార్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మోటకొండూరు మండల అధ్యక్షులు యేల్లంల సంజీవ రెడ్డి ఆదేశాల మేరకుమంగళవారం రోజుమోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీమండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ అధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొమ్మ కార్యక్రమం అలాగే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు.సోమవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ను ఈ యొక్క రాష్ట్ర డిజిపి తక్షణమే చర్యలు తీసుకొని అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపియలని కోరుతూ మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శినెమ్మని సుబ్రమణ్యం,మండల ఉప అధ్యక్షులు భుమండ్ల అశోక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుబొట్ల నర్సింహారావు, మండల కార్యదర్శి బోట్ల సంజీవ, మండల కార్యదర్శి వంగల మల్లేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భూమండ్ల నరేందర్, మాజీ ఎంపీటీసీ బల్దా రామకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు బాల్దా సిద్ధులు,అమ్మనబోలు గ్రామ శాఖ అధ్యక్షులు శిలా బాలకృష్ణ, చందేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్ , మాజీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య మాజీ వార్డు సభ్యులు కొల్లూరి మహేందర్ బుగ్గ సిద్ధులు ,దయల పాండు, కొల్లూరి రంజిత్, బాల్దా మధు,రేగు నర్సింహా , మర్రి కుక్కల గణేష్, జంపాల నరేందర్ , వడ్డేబోయిన జహంగీర్, గడ్డం మహేష్, అంగడి యాదయ్య, చందేపల్లి గ్రామ కార్యకర్తలు, అమ్మనబోలు గ్రామ కార్యకర్తలు,మోట కొండూరు కార్యకర్తలు ,వర్టూర్ గ్రామ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు టైలరింగ్ రంగంలో అగ్రగామిగా రాణించాలి

## మహిళలకు టైలరింగ్ సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ మహిళలు టైలరింగ్ రంగంలో మరింత వృద్ధి చెందుతున్నారని ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలకు అధునాతనమైన టైలరింగ్ లో మరింత మెలకువలు నేర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలో మంగళవారం నాడు స్థానిక ఐబీ వద్ద బండారు కాంప్లెక్స్ లో యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ గత 90 రోజులుగా పూర్తి చేసుకున్న మహిళలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో సమాజంలో మంచి వ్యాపారులుగా పేరు తెచ్చుకోవాలని అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకుశిక్షణ నిపుణులచే శిక్షణను ఇప్పించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ కుట్టూ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, నల్గొండ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఎండి యూనిస్, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్,ముక్క మాల వెంకటయ్య,తెలంగాణ స్టేట్ సేవాదళ్ ప్రెసిడెంట్, వైయస్ఆర్సీపీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు వెంకటరమణమహా లక్ష్మయ్య,ఏఆర్డిఎస్ ప్రెసిడెంట్ కాజా ఖైరతాలి, బయటి కంప్యూటర్స్ ఇన్చార్జ్ మహమూద్, టైలరింగ్ శిక్షణ స్టాఫ్ ఫాతిమా ఉమా నహీద్ షరీన్ అయిషా జావేద్ ఉజ్మా ప్రసన్న రాంబాబు నేనావత్ రవి తదితరులు పాల్గొన్నారు..



## బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలి

## లియువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజరమేష్ యాదవ్

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 6 దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోమవారం నాడు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే వెనకకి తీసుకుని, ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రాజరమేష్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మాల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు యాదవ్,దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నేతలు , రహిమ్,శేఖర్ గౌడ్, ఎరుకల అశోక్ గౌడ్, మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖలీల్ బేగ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడకంటి శివ గౌడ్, ఇమ్రాన్, సాయి రాథోడ్, మొగుతాల మహేష్,అజార్, తరుణ్, అన్వర్,ఎన్ ఎస్ యు ఐ మణి, ఏలూరి సాయి, బోయపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానికంగా ఉండని ఎస్సీ సంక్షేమ హాస్టల్

## వార్డెన్లను సస్పెండ్ చేయాలి బిఎస్ఎఫ్ఐ డిమాండ్

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 6 భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం కేంద్రంలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో మాట్లాడడం జరిగినది. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అందాల్సిన మెనూ ప్రకారం భోజనం అందించడంలో హాస్టళ్లల్లో వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేనూ అమలు చేయాలని, విద్యార్థులు అడిగితే విద్యార్థులను వర్కర్లు బూతు పురాణాలతో తిట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. సంక్షేమ హాస్టల్లో మౌలిక సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నెలసరి సంబంధించినటువంటి హెల్త్ చెకప్ లు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వీటన్నిటిని చూసి చూడనట్టు జిల్లా అధికారులు కూడా వ్యవహరించడం ఎంతవరకు సరైనదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క వార్డెన్ కి మూడు, నాలుగు హాస్టళ్లు అప్పజెప్పి జిల్లా అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారుతప్ప విద్యార్థులకు న్యాయం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వార్డెన్లపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చింతపల్లి మండల కార్యదర్శి శివ,చంద్రశేఖర్ రాము, మహేష్, శ్రీను వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సత్సంగం ఘనమైన మన భారతీయత



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6దశరథ మహారాజు తన నలుగురు కొడుకులతో కూడిన వివాహ శోభాయాత్రతో కలసి... సకుటుంబ సపరివారంగా, బంధు మిత్రుల సమేతంగా బయలుదేరి జనక మహారాజుగారి ద్వారం వద్దకు వెళ్తాడు.అప్పుడు జనక మహారాజు తాను స్వయంగా ఎదురు వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో వారి వివాహ శోభాయాత్రకు సాదరపూర్వక స్వాగతం చెబుతాడు. వెంటనే దశరథ మహారాజు ముందుకు వెళ్లి జనక మహారాజుకు పాదాభివందనం చేస్తాడు. జనక మహారాజు దశరథ మహారాజు యొక్క భుజం తట్టి పైకి లేపి సంతోషంతో కౌగలించుకొని... "రాజా! మీరు పెద్దవారు. పైగా వరుని పక్షంవారు. ఇలా మీరు నాకు పాదాభివందనం చేయడం ఏమిటి?" గంగానది వెనక్కు ప్రవహించడం లేదు కదా అని అంటాడు.అప్పుడు దశరథ మహారాజు అద్భుతమైన, సుందరమైన జవాబు చెబుతాడు...మహారాజా! మీరు దాతలు... కన్యాదానం చేస్తున్నారు... నేనైతే యాచకుణ్ణి... మీ ద్వారా కన్యను పొందాలని వచ్చాను... ఇప్పుడు చెప్పండి. దాత మరియు యాచకులలో ఎవరు పెద్ద?ఎవరు గొప్ప?" అని అంటాడు.ఆ మాటలను విన్న జనక మహారాజు కళ్ళల్లోంచి ఆనందబాష్పాలు రాలుస్తూ ఇలా అంటాడు... "ఏ గృహంలో అయితే కూతుళ్లు ఉంటారో... వాళ్ళు భాగ్యవంతులు. ఏ గృహంలో ఆడవాళ్ళు సుఖంగా వుంటారో వాళ్ళు పుణ్య మూర్తులు. ఎంత గొప్ప సంస్కృతి మనదిఇదీ ఘనమైన మన భారతీయత..తిరుమల శంకర్ (పాత్రికేయులు, ఆధ్యాత్మిక, సామాజికవేత్త)



# ఘనంగా పీసీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ దూధిపాల వేణుధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

దేవరకొండ ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం లో పీసీసీ సభ్యులు పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు దేవరకొండ పట్టణం కొండమల్లేపల్లి లో ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా స్థానిక దేవరకొండ పట్టణంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలో డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్యుఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో డాక్టర్ దూదిపాల వెనుధర్ రెడ్డి శాలువాతో సత్కరించి పుట్టినరోజు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణు రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనునిత్యం ప్రజా సేవకై ప్రజల వెంటే ఉంటానని ప్రజాక్షేమమే తన ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కోర్ర యుగంధర్ నాయక్, సయ్యద్ మోయిన్ పాష, వెంకటేష్,లింగయ్య, గిరి, జంగయ్య,అవినాష్,సంతోష్ తదితరులు ఆయన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐదవ రోజుకు చేరిన వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 06చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 113 ,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మండల పాత్రికేయులు మాట్లాడుతూ..చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టామని అన్నారు. చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించి నిరుపేదలైన జర్నలిస్టులను ఆదుకోవాలని అధికారులను కోరారు. జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలి

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఘనం నరసింహ కురుమ

వాడతా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 06 ఎన్నో సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యగా వారదిగా ఉండి, తమ వృత్తినే జీవనాధారంగా నమ్ముకొని జీవిస్తున్నారని అటువంటి నిరుపేదలైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను ఇచ్చి ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఘనం నరసింహ కురుమ ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల 113 ,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని కోరుతూ అలాగే అట్టి ప్రభుత్వ భూములలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాల ఇవ్వాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టులకు పూలదండలు వేసి తన సంఘీభావం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎంతో నిజాయితీగా, నిబద్ధతగా నిజాలను బయటకు తీస్తూ సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. అటువంటి విలేకరులకు ఇంతవరకు కూడా ఇంటి స్థలాలు దక్కకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి బీమా సౌకర్యాలు కూడా కల్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తహసిల్దార్ కు వినతి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 06

చౌటుప్పల్ మండలంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ మంగళవారం తహసిల్దార్ హరికృష్ణకు చౌటుప్పల్ వర్కింగ్ జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు మాట్లాడుతూ... చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113 ,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు.చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలోని భూమిని భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించకుండా కాపాడాలని అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని 113 ,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించగా ఇట్టి విషయాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి స్థానిక ఆర్డిఓ కి తెలిపామన్నారు.ఆర్డిఓ జగన్నాధ రావు అట్టి భూమిని గతనెల జనవరి 20న సర్వే చేయించి హద్దురాల నాటి బౌండరీలను ఫిక్స్ చేశారన్నారు. కానీ రెండు రోజులు తిరగకముందే గుర్తుతెలియని వ్యక్తులు హద్దురాలను రాత్రి వేళలో కూల్చివేసారని అన్నారు. అట్టి సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక అధికారులకు గతంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అట్టి ప్రభుత్వ భూమికి సరైన రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రించారన్నారు. ప్రజా అవసరాల కోసం, ప్రభుత్వ కార్యకలాపాల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడాలని తాము నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు. ఇట్టి ప్రభుత్వభూమిని కాపాడాలని స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చినామని అన్నారు. ఇట్టి ప్రభుత్వ భూమిలో ఎంతోకలంగా ఎదురు చూస్తున్నా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని తాహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహణ వారోత్సవాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో నేటి నుండి తేదీ :07-02-2024 నుండి తేదీ:14-02-2024 వరకు ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ వారోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా తిమ్మాపురం గ్రామంలో నేడు బుధవారం రోజు నుండి నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులు,మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు గ్రూపుల సభ్యులు, యువజన సంఘాల అధ్యక్షకార్యదర్శులు మరియు సభ్యులు, స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ కోరుతున్నారు.




# ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 06చౌటుప్పల్ మండలం కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టుకు పేషీకీ హాజరైన సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అడిగితే విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఏడు సంవత్సరాలుగా కోర్టు చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. నియంత పోకోడల వల్ల టిఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందని అన్నారు. ప్రజలకు అనుగుణంగా ఉండకపోతే ప్రభుత్వాలు కూలిపోతాయని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిరూపించారని అన్నారు.నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులను పరిశీలించి ఎత్తివేయాలని కోరారు.కోర్టుకు పేషీకీ సహకరించిన న్యాయవాదులు తడక మోహన్, ఎండి ఖయ్యూం పేషీకీ హాజరైన నాయకులు దొడ్డి లింగస్వామి, ఆవుల శివాజీ, చీమకుండ్ల మధు, పబ్బు శివ, కునూరు గణేష్, నత్తి నరేష్, బత్తుల వేణు, చిన్నం సాయి, బాల్యం నరేష్, దొంతగోని అమరేందర్, మడగొని కిరణ్, పబ్బు నవీన్,అర్రురి నితిన్, బొమ్మ కంటి వినోద్, తదితరులు పాల్గొన్నారు..

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పిఏసిఎస్ లో సభ్యత్వం నమోదు చేసుకోవాలి:డైరెక్టర్ పంజాల వెంకటేష్ గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని పిఏసిఎస్ లో సభ్యత్వం లేని రైతులు సభ్యత్వం కొరకు అప్లికేషన్ చేసుకోగలరు, దీనికి కోసం రైతులకు కనీసం రిజిస్ట్రేషన్ అయిన 10 గుంటల భూమిని కలిగి ఉండాలి. సభ్యత్వం పొందిన వారు సింగిల్ విండో ఎన్నికల్లో ఓటు హక్కును పొందుతారు.సభ్యత్వం నమోదుకు కావలసిన పత్రాలు:-1.పాస్ బుక్ జిరాక్స్,2.1బి జిరాక్స్,3.ఆధార్ కార్డు,4.రెండు పాస్ ఫోటోలు,5.రూ.500/- రుసుము.గమనిక:- చివరి తేది.15.02 2024 అని పిఏసిఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్ గౌడ్ పత్రికలకు తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్

మందమర్రి ఫిబ్రవరి 6: వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేపట్టి సమాజంలోని చివరి వ్యక్తి వరకు తీసుకెళ్లడం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి బిజెపి గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రచారంలో భాగంగా మందమర్రి పట్టణంలోని 19వ బూత్ లలో బిజెపి నాయకులు పర్యటించి ప్రజలందరినీ కలసి వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. గత 10 ఏళ్లలో నరేంద్ర మోధి సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రభుత్వం సాధించిన పథకాలు, గత మేనిఫెస్టోలో ఇచ్చిన అయోధ్య హామీ అమలు, చేసిన పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, ప్రోగ్రాం కో కన్వీనర్ మల్లోజుల అభిలాష్, భూత్ కోఆర్డినేటర్ రమేష్, కోఆర్డినేటర్ రామ్ కిష్టయ్య, సీనియర్ డివి దీక్షితులు రామటెంకి దుర్గరాజ్, పోతునూరు రాజేందర్, ఏర్రోజు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# బిజెపి గావ్ చలో అభియాన్ పల్లెకు పోదాం

మందమర్రి టౌన్కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేపట్టి సమాజంలోని చివరి వ్యక్తి వరకు తీసుకెళ్లడం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి బిజెపి గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రచారంలో భాగంగా మందమర్రి పట్టణంలోని 19వ బూత్ లలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలియ తిరుగుతూ అక్కడ ఉన్న ప్రజలందరినీ కలసి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. గత 10 ఏళ్లలో నరేంద్ర మోధి సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రభుత్వం సాధించిన పథకాలు, గత మేనిఫెస్టోలో ఇచ్చిన అయోధ్య హామీ అమలు, చేసిన పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, ప్రోగ్రాం కో కన్వీనర్ మల్లోజుల అభిలాష్, భూత్ కోఆర్డినేటర్ రమేష్, కోఆర్డినేటర్ రామ్ కిష్టయ్య, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రామటెంకి దుర్గరాజ్, పోతునూరు రాజేందర్, ఏర్రోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ కు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 6



ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన గుండ్లపల్లి శివారెడ్డి 28 గత నాలుగేళ్లుగా యాచారం మండలంలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వ హిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక మంగళవారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి గుండ్లపల్లి నర్సింహ్మారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బానిస సుమన్ దిష్టిబొమ్మ దహనం

## - బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండలతో నిరసన

మందమర్రి ఫిబ్రవరి 6: వార్త మిర్రర్ ప్రతినిధిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన చెన్నూర్ మాజి ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోనీ పాలచెట్టు ఏరియా లో బాల్క బానిస సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి ఊరేగించి దిష్టిబొమ్మను దహనం చేయడం చేశారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ నీలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో చెన్నూరు నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వమని,ఒకవేళ వస్తే చెప్పు దెబ్బలు తినడంతో పాటు చెప్పుల దండలు వేసి స్వాగతం పలుకుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రామచందర్,చిర్రకుంట సర్పంచ్ వడ్నాల కొమురయ్య,మండల సీనియర్ నాయకులు పైడిమల్ల నర్సింగ్.మండల యువజన అధ్యక్షులు ఆకుల అంజి,మహిళా మండల అధ్యక్షురాలు నూగురి రాధా,చిర్రకుంట మాజీ ఉపసర్పంచ బైర్నిని లక్ష్మణ్,ఎనగందుల శ్రీనివాస్,ఆదిల్ పెట్ మాజీ సర్పంచ్ గోదారి రాజేష్,సారంగపల్లి మాజీ సర్పంచ్ కమల మనోహర్ రావు,సారంగపల్లి మాజీ సర్పంచ్ ఆసంపల్లి రాజయ్య,ఎగుడా రాయమల్లు,ఎండి అఫ్జల్,నర్సింగ్ రోజు తిరుపతి,మరాఠీ శంకర్,పేరాల శ్రీనివాస్,బరతపు తిరుపతి,వేల్పుల శంకర్,గట్టు హరీష్, కొట్టే సంపత్,ఎండి సులేమాన్,జుంబిది శంకర్,ధాడి అజయ్,మహిళ నాయకురాలు పాల్గొన్నారు.



# ఆ రెండు బ్యాంకుల్లో ఎఫ్డీలపై వడ్డీల జాతర పెట్టుబడిదారులకు ఇక పండగే

గత మూడు త్రైమాసికాల నుంచి రెపో రేటును ఆర్బీఐ యథాతథంగా ఉంచడంతో వడ్డీ రేట్లకు పెపంపునకు బ్రేక్ పడింది. కానీ డిపాజిటర్లను ఆకర్షించడానికి కొన్ని బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులు ఈ వరుసలో ముందున్నాయి. ఇటీవల ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన కరూర్ వైశ్యా బ్యాంక్ ఇటీవల తన ఫిక్స్డ్ డిపాజిట్ (ఎఫ్డి) వడ్డీ రేట్లను రూ. 2 కోట్ల కంటే తక్కువకు సవరించింది. మరో ప్రైవేట్ బ్యాంక్ కర్నాటక బ్యాంక్ ఎంపిక చేసిన పదవీకాలాలపై తన ఎఫ్డీ వడ్డీ రేట్లను మార్చింది. రెండు బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్ల సవరించిన రేట్లు ఫిబ్రవరి 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి.భారతదేశంలో నమ్మకమైన పెట్టుబడి సాధనాలుగా ఫిక్స్డ్ డిపాజిట్లు అవతరించాయి. పెట్టుబడికి మంచి రాబడి రావడంతో అందరూ ఎఫ్డీల్లో

# ఘనంగా ప్రజల మనిషి ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు












సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు స్థానిక చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు..ఈ వేడుకలకు ఆయన విచ్చేసి గ్రామ ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు..ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకొని మాట్లాడుతూ ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నా జన్మదిన వేడుకలు మీ అందరి తరపున చేసుకోవడం నాకు సంతోషంగా ఉందన్నారు.. ప్రతి ఒక్కరికి ఏ సమస్య ఉన్న నేను మీకు అండగా ఉంటానని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, అధ్యక్షుడు నయీమ్ షరీఫ్, రాత్తుపల్లి యాదయ్య, ఎండి మూస, ఉప్పల వెంకటేష్, చిలుకూరి శీను, బాలు నాయక్, గునిగంటి రాజు, బల్లుగి శివ, ఉప్పల నాగరాజు, రేవన పెల్లి గోపాల్, వివిధ పార్టీ నాయకులు రసాల యాదయ్య, పాలకూర యాదయ్య,చిలువేరు శంకర్, చిలువేరు జంగయ్య,రహీమ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్‌లో వస్తున్న గ్యాంగ్‌స్టర్

పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా నిర్మాణం నుంచే అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. కొద్ది మాసాల క్రితం విడుదలైన ఫస్ట్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. పవన్‌కల్యాణ్ ట్కస్టైలిష్ లుక్స్‌తో కనిపించారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. ముంబయి, జపాన్ నేపథ్యంలో నడిచే గ్యాంగ్‌స్టర్ కథాంశమిదని, పవన్‌కల్యాణ్ ఇప్పటివరకు ఈ తరహా రోల్‌లో కనిపించలేదని అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని తెలిసింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.



# భావోద్వేగాలతో కట్టిపడేసే 'యాత్ర-2'

వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర ఆధారంగా రూపొందిన 'యాత్ర' చిత్రం 2019లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. కేరళ సూపర్‌స్టార్ మమ్ముట్టి అందులో రాజశేఖరరెడ్డి పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆ సినిమాకు కొనసాగింపుగా రూపొందిన సినిమా 'యాత్ర 2'. ఇందులో వైఎస్ఆర్‌గా మమ్ముట్టి నటించగా, ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాత్రలో తమిళహీరో జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకూ ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వైఎస్ జగన్ పాదయాత్ర నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని దర్శకుడు మహి వి.రాఘవ్ తెలిపారు. ఈ నెల 8న సినిమా విడుదల కానుంది. 'ఇది తెలిసిన కథే అయినా సినిమా ఎలా తీశాం, ఏ ఎమోషన్‌లో నడిపించామన్నది ఎవ్వరికీ తెలీదు. ఎన్నో ఎమోషనల్ సీన్స్, తెలియని అంశాలు ఈ సినిమాలో ఉంటాయి. మేం చెబుతున్నది నిజమా? అబద్ధమా? అనేది పక్కనపెడితే%ా% ఆ సన్నివేశాల్లో ఉన్న ఎమోషన్ జనాన్ని కట్టి పడేస్తుంది. తండ్రికి కొడుకు ఇచ్చిన మాట అనే పాయింట్ చుట్టూ ఈ కథ నడుస్తుంది. ఎవ్వరినీ కించపరిచేలా ఈ సినిమా ఉండదు. మమ్ముట్టి, జీవాల నటన సినిమాకు హైలైట్' అని తెలిపారు. జగన్ పాత్ర చేయడానికి చాలా కష్టపడ్డానని, యూట్యూబ్ వీడియోలు చూస్తూ ప్రాక్టీస్ చేశానని, దర్శకుడు మహి ఓ తపస్సులా ఈ సినిమా తీశారని, ఇందులో ఎమోషనల్ అంశాలు చాలా ఉంటాయని జీవా తెలిపారు.



# నిర్మాతగా అలియా

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియాభట్ నిర్మాతగా మారారు. 'పోచర్' అనే క్రైమ్ సిరీస్‌కు ఆమె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వర్తించనుంది. ఆమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్‌కానుంది. రిచీ మోహతా ఈ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ఏనుగు దంతాల స్మగ్లింగ్ నేపథ్యంలో క్రైమ్, మాఫియా అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. అమెజాన్ ప్రైమ్ వంటి ప్రముఖ సంస్థతో కలిసి నిర్మాతగా బాధ్యతలు నిర్వహించడం ఆనందంగా ఉందని అలియాభట్ చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'ఈ సిరీస్‌లో గొప్ప సందేశం ఉంటుంది. కేవలం మనుషులపైనే కాదు ఈ భూమి మీద నివసించే ప్రతీ జీవిపై మనం కరుణ చూపించాలనే మానవీయ కోణంలో ఈ సిరీస్‌ను రూపొందించారు. తప్పకుండా ఇది అందరిలో పరివర్తన తీసుకొస్తుంది. ఈ సందేశం చాలా మందికి చేరుతుంది' అని అలియాభట్ పేర్కొంది.

# జ్యోతిక పోరాటం

జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్‌వై.గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్.ప్రకాశ్, ఎస్ఆర్.ప్రభు నిర్మించిన తమిళ చిత్రం 'రాక్షసి'. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం చక్కటి ఆదరణ పొందింది. తాజాగా ఈ చిత్రం తెలుగులో 'అమ్మ ఒడి' టైటిల్‌తో విడుదలఅవుతున్నది. వడ్డి రామానుజం, వల్లెం శేషారెడ్డి నిర్మాతలు. సోమవారం ట్రైలర్ విడుదలైంది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే టీచర్‌గా జ్యోతిక నటించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేవారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేస్తున్న ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేలా ఉంది. నాగినీడు హరీశ్ పేరడి, పూర్ణిమ భాగ్యరాజ్, సత్యన్ ముఖ్యపాత్రలు పోషించారు. డబ్బింగ్, సెన్సార్ అనంతరం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038